## 'స్థానిక' ఎన్నికల్లో సత్తా చాటాలి



వివరాలు మెయిన్‌లో...



# ప్రజాపక్షం
# జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

గురువారం | 26 జూన్, 2025 | పేజీలు : 08


# హద్దు దాటుతున్న ఆర్‌ఎంపిలు

### శంకర్‌దాదా ఎంబిబిఎస్ వైద్యం
### రోగుల ప్రాణాలతో చెలగాటం



**ప్రజాపక్షం/మంగపేట :** పల్లెల్లో ఏ చిన్న అనారోగ్య సమస్య వచ్చినా ముందుగా గుర్తొచ్చేది ఆర్‌ఎంపీ డాక్టర్లే దేవుళ్లను ఎంతగా నమ్ముతారో అంతకన్నా ఎక్కువగా గ్రామాల్లో ఆర్‌ఎంపీలను నమ్ముతారు. కుటుంబంలో ఎవరికీ ఏ చిన్న అనారోగ్య సమస్య వచ్చినా ఆర్‌ఎంపిల దగ్గరకు పరుగెత్తుకుని వెళ్తారు. అయితే ఆ గుడ్డి నమ్మకమే ఆర్‌ఎంపీ డాక్టర్లకు కాసుల వర్షం కురిపిస్తుండగా కొన్నిసార్లు రోగుల ప్రాణాల మీదకు తెచ్చిపెడుతుంది. పల్లెల్లో ఆర్‌ఎంపిల క్లినిక్‌లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తుండగా ఓ తెలుగు సినిమాలో చూసినట్లు అర్హత లేని శంకర్ దాదా ఎంబీబీఎస్ డాక్టర్లు ఇంజక్షన్ల దగ్గర నుండి మొదలుకొని సున్తి వంటి చిన్నపాటి ఆపరేషన్లు వరకు ఎంచక్కా చేసేస్తున్నారు. మరికొందరు అదే క్లినిక్ కు అనుబంధంగా మెడికల్ షాప్స్, పాథాలజి లాబ్స్ నిర్వహిస్తూ రోగ నిర్దారణ పరీక్షలు చేసేస్తున్నారు.

### విచ్చలవిడిగా యాంటీబయోటిక్స్ వినియోగం

కొందరు ఆర్‌ఎంపీ డాక్టర్లు యాంటీబయోటిక్స్‌తో పాటు స్టెరాయిడ్స్ వంటి వాటిని రోగులకు ఇస్తున్నారు అనేది బహిరంగ రహస్యమే. స్పెషలైజేషన్ చేసి అన్ని అర్హతలు ఉన్న డాక్టర్లు మాత్రమే రాయాల్సిన మందులను గ్రామాల్లో ఆర్‌ఎంపీలు రెఫర్ చేయడం ఆందోళన కలిగిస్తుంది. అంతటితో ఆగని కొందరు ఆర్‌ఎంపీలు అర్హత లేకున్న ప్రిస్క్రిప్షన్ రాయడంతో పాటు ప్రథమ చికిత్సకు వచ్చే రోగులకు ఇంజక్షన్లను ఇస్తున్నారు. ఆర్‌ఎంపీ ల దగ్గరికి వచ్చిన వారి ఆరోగ్య స్థితిపై పూర్తి అవగాహన లేకుండా ఇస్తున్న మందులు భవిష్యత్తులో అనేక దుష్పరిణామాలకు కారణం అవుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కేవలం ప్రథమ చికిత్స మాత్రమే అందించాల్సిన ఆర్‌ఎంపి లు పరిధికి మించి వైద్యం చేయడం పట్ల తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

### ప్రైవేట్ హాస్పిటల్స్‌తో కమిషన్ దందాలు

వరంగల్ హన్మకొండ మణుగూరు భద్రాచలం ఖమ్మం కేంద్రంగా ఉన్న కొన్ని ప్రైవేట్ ఆస్పత్రులతో పాటుగా ప్రైవేట్ డయాగ్నొస్టిక్ సెంటర్స్, పాథాలజీ ల్యాబ్స్‌తో కుమ్మక్కు అయిన ఆర్‌ఎంపీలు కమిషన్ దందాలకు తెర లేపారు. ప్రథమ చికిత్సకై వచ్చిన వారికి లేని రోగాలను అంటగట్టి ప్రైవేట్ ఆస్పత్రుల పాలు చేస్తున్నారు. రోగం చిన్నదే అయినా ఆ భయాన్ని పెద్దగా చూపి లక్షల్లో గుంజుతున్నారు. ఒక్కో పేషంట్‌ను రెఫర్ చేస్తే రోగాన్ని బట్టి 40 నుండి 60 శాతం వరకు కమిషన్ ఆర్‌ఎంపీలకు ఇస్తూ మరికొందరు పేషంట్లను తీసుకువచ్చే విధంగా యాజమాన్యాలు ప్రోత్సహిస్తున్నాయి.

### కఠిన చర్యలు అవసరం

ప్రథమ చికిత్స ముసుగులో అర్హతకు మించిన వైద్యం చేస్తూ యాంటీబయాటిక్స్ స్థిరాయిడ్స్ వంటి వాటిని వాడుతున్న ఆర్‌ఎంపీల పట్ల కఠినంగా వ్యవహరించాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఏదైనా అనర్థం జరిగినప్పుడే మాత్రమే మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్లు రైడ్స్ చేస్తున్నారని మిగిలిన సందర్భాలలో కనీసం పట్టించుకోవడం లేదని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇకనైనా ఆఫీసర్లు ఇలాంటి శంకర్ దాదా ఎంబీబీఎస్ లపై ఉక్కుపాదం మోపాలని పలువురు కోరుతున్నారు.

### డిసెంబర్ వరకు
# స్మార్ట్ సిటీ పనులు పూర్తి

### స్మార్ట్ సిటీ పనుల పురోగతిపై వీడియో కాన్ఫరెన్స్
### హాజరైన కమిషనర్ చాహత్ బాజ్ పాయ్



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :** జీడబ్ల్యూఎస్‌సిసిఎల్ (గ్రేటర్ వరంగల్ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్) ను కొనసాగించాలని స్మార్ట్ సిటీ జాయింట్ సెక్రటరీ రూప మిశ్రా అన్నారు. బుధవారం న్యూఢిల్లీ నుండి ఎంపిక చేయబడిన స్మార్ట్ సిటీ నగరాల కమిషనర్‌లు ఉన్నతాధికారులతో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో నగరం నుండి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ హాజరై నగరం లో కొనసాగుతున్న స్మార్ట్ పనుల పురోగతిని వివరించారు. ఈ సందర్భంగా జాయింట్ సెక్రటరీ మాట్లాడుతూ, స్మార్ట్ సిటీ పదవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఎన్నికైన 100 స్మార్ట్ సిటీ నగరాలలో ఎస్‌పివిసి (స్పెషల్ పర్పస్ వెహికల్) లను, వరంగల్ నగరం లో, గ్రేటర్ వరంగల్ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ (జీడబ్ల్యూఎస్‌సిసిఎల్)ను మూసి వేయకూడదని యధావిధిగా కొనసాగించాలని, డిసెంబర్ వరకు వివిధ దశలలో కొనసాగుతున్న స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులను పూర్తి చేయాలని ఇందుకోసం ఎలాంటి నిధుల కేటాయింపు జరగదని గతం లో కేటాయించిన నిధుల తోనే సూచించిన గడువు లోగా పూర్తి చేయాలని, ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ (ఐసిసిసి) ను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని జాయింట్ సెక్రటరీ తెలిపారు. ఈ సమావేశంలో ఈఈ లు శ్రీనివాస్, రవి కుమార్, స్మార్ట్ సిటీ పిఎంసి ఆనంద్ ఓలేటి, ఐటీ మేనేజర్ రమేష్ పాల్గొన్నారు.

### కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా
# ప్రభుత్వ పాఠశాలల్లో ఫలితాలు




### స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**ప్రజాపక్షం/స్టేషన్ ఘన్‌పూర్:** కార్పొరేటు విద్యా సంస్థలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. బుధవారం స్టేషన్‌ఘన్‌పూర్‌లోని గిరిజన హాస్టల్ డార్మెటరీ భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్యఅతిథిగా హాజరై శిలాఫలకాన్ని ఆవిష్కరించి భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరిజన హాస్టల్ భవనం పూర్తిగా నిరుపయోగంగా ఉందని నా దృష్టికి వచ్చిన వెంటనే రూ.63.50 లక్షలు మంజూరు చేయించి పూర్తిస్థాయిలో మరమ్మతులు చేయించి పునర్

తరువాయి 3లో...

### రోడ్డు ప్రమాదంలో
# ఇద్దరు యువకులు దుర్మరణం

### ద్విచక్ర వాహనాన్ని డిసిఎం ఢీకోనడంతో ప్రమాదం







**ప్రజాపక్షం/చిట్యాల :** మండలంలోని ఎల్లేటి రామయ్య పల్లి గ్రామసమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతిచెందారు. బుధవారం చిట్యాల మండలంలోని కైలాపూర్ గ్రామానికి చెందిన సకినాల సత్యమ్మ రవి దంపతుల రెండవ కుమారుడు కుమారస్వామి(20) నవాబ్‌పేట గ్రామానికి చెందిన మహమ్మద్ రహీం కుమారుడు అకీమ్ (17) ఏలేటి రామయ్య పల్లి గ్రామ సమీపంలో చిట్యాల నుండి జమ్మికుంట వైపువెళ్తున్న డీసీఎం వ్యాన్ బియ్యం లోడ్‌తో నవాబుపేట నుండి చిట్యాల వైపు ద్విచక్ర వాహనంపై వస్తుండగా ఎదురెదురుగా ఢీకొని ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. డిసిఎం వ్యాను జమ్మికుంటకు చెందినదిగా గుర్తించారు. వ్యాన్ డ్రైవర్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

# శాకంబరీ నవరాత్రి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :** వరంగల్ నగరంలోని శ్రీభద్రకాళి దేవస్థానంలో బుధవారం పత్రికా సమావేశం నిర్వహించి ఇఒ శేషు భారతి, ఆలయ ప్రధాన అర్చకులు శేషు ధర్మకర్తలు ఆధ్వర్యంలో శాకంబరి నవరాత్రి ఉత్సవాల కరపత్రాలు, పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇఒ శేషు భారతి మాట్లాడుతూ వరంగల్ మహానగరంలో విరాజిల్లుతున్న భద్రకాళి దేవస్థానంలో 15 రోజుల పాటు జరిగే శాకంభరీ నవరాత్ర మహోత్సవాలు గురువారం నుంచి ప్రారంభం కానున్నాయని తెలిపారు. ఉత్సవాల సందర్భంగా ఆలయాన్ని సందర్శించే భక్తులకు ఎలాంటి ఆసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని ఆమె తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారన్నారు. సమావేశంలో చైర్మన్ డాక్టర్ శివ సుబ్రహ్మణ్యం, ధర్మకర్తలు తోనుపునూరి వీరన్న, ఓరుగంటి పూర్ణచందర్, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, మోతుకూరి మయూరి, నార్ల సుగుణ, జారతి వెంకటేశ్వర్లు, పాలడుగుల ఆంజనేయులు, అనంతుల శ్రీనివాస్ రావు, ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు, అర్చకులు పర్నంది నర్సింమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలి



**ప్రజాపక్షం/వరంగల్ ప్రతినిధి :** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని, కార్మికులకు, ఉద్యోగులకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, పని భద్రత కల్పించాలని ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా డిమాండ్ చేశారు. జాతీయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జూలై 9న హైదరాబాద్ ఇందిరా పార్క్ మహాధర్నా చేపట్టనున్న సార్వత్రిక సమ్మెకు సంబంధించిన నోటీసును వరంగల్ అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్ డాక్టర్ యశస్విని కి బుధవారం సమ్మె నోటీస్ ను ఉద్యోగులు అందజేశారు. కార్యక్రమంలో నర్సింగ్ ఆఫీసర్ ఆర్. భాగ్యలక్ష్మి, ఏఎన్ఎం కోమల పాల్గొన్నారు.

## మహిళకు జరిమానా



**ప్రజాపక్షం/నెక్కొండ :** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పత్తిపాక తండకి చెందిన భాను జ్యోతి నాటసార విక్రయిస్తూ గతంలో ఎక్సైజ్ అధికారులకు పట్టుబడిన సందర్భంలో ఆనాడు తాసిల్దార్ ముందు జ్యోతిని బైండ్ ఓవర్ చేసిన ఎక్సైజ్ పోలీసులు, అయినా మళ్లీ యథావిధిగా నాటు సారా విక్రయిస్తూ నర్సంపేట ఎక్సైజ్ పోలీసులకు దొరకడంతో ఆమెను నెక్కొండ తహసిల్దార్ వేముల రాజకుమార్ ముందు హాజరుపరచగా తహసీల్దార్ భానొతు జ్యోతి బైండోవర్ నిబంధనను ఉల్లంఘించినందువల్ల ఆమె కి 50 వేల రూపాయల జరిమానా విధించాగ 50 వేల రూపాయల చాలా తీసి రసీదు ను సంబంధిత అధికారులకు అందించిన బానోతు జ్యోతి, ఈ సందర్భంగా ఎక్సైజ్ ఎస్సై శర్వాణి తహసిల్దార్ వేముల రాజ్ కుమార్ లు మాట్లాడుతూ నాటు సారా తయారు చేసిన అమ్మిన రవాణా చేసిన బైండోవర్ నిబంధన ఉల్లంఘించిన రెండు సంవత్సరాల కఠిన కారాగార శిక్షతోపాటు జరిమానా ఉంటుందని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది లింగేశ్వర, మహమ్మద్ హైమద్, స్వర్ణలత వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## సమర్ధంగా ఆరోగ్య శిబిరాల నిర్వహణ



**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి:** ఆరోగ్య వైద్య శిబిరాలు సమర్ధవంతంగా నిర్వహించాలని డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్ అన్నారు. వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.సాంబశివరావు ఆదేశాలతో డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్ వరంగల్ లోని మండిబజార్, నిజాంపూర్ ఆరోగ్య ఉపకేంద్రాలలో నిర్వహిస్తున్న స్పెషల్ క్యాచ్ అప్ ఇమినైజేషన్ సెషన్స్, స్టాప్ డయేరియా క్యాంపెనియన్ పర్యవేక్షించి అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తల సంప్రదించి వారి సలహా ప్రకారం మందులు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు శోభారాణి, మసూద్ అలీ, ఆరోగ్య కార్యకర్త శశికళ, అంగన్‌వాడి కార్యకర్తలు సుజన, సువర్ణ, ఇందిరా, జ్యోతి, ఆశా కార్యకర్తలు శ్యామల, తేజ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాహక్కు చట్టాన్ని తప్పనిసరి అమలు చేయాలి



**ప్రజాపక్షం/నెక్కొండ :** విద్యా హక్కు చట్టాన్ని ప్రతి ప్రైవేటు పాఠశాలలో తప్పనిసరిగా అమలు చేయాలని నెక్కొండ మండలంలో యుఎస్ఎఫ్ఐ, పిడిఎస్‌యు, ఎంఎస్ఎఫ్ ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం ఎంఇఒ రత్నమాలకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మొగిలిచర్ల సందీప్, పిడిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షుడు కొమ్ముక రవి, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు చింత సిద్దులు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలను పాటించని పాఠశాలపై చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఫీజు రెగ్యూలేటరీ కమిటీ, తల్లితండ్రులు, కలెక్టర్, ప్రభుత్వ నిర్ణయాల మేరకు ఫీజు పట్టికను ప్రతి పాఠశాలలో ఏర్పాటు చేయాలని కోరారు. పాఠశాలలో విద్యార్థులకు మౌలిక వసతులు, క్రీడా ప్రాంగణాలను విధిగా ఏర్పాటు చేయాలని, సౌకర్యాలు లేని పాఠశాలల పర్మిషన్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

## ఆపరేషన్ కగార్ ఆపాలి : సిపిఐ(ఎంఎల్) డిమాండ్



**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి:** ఆపరేషన్ కగార్‌ను ఆపాలని సిపిఐ ఎంఎల్ కేంద్ర కమిటీ సభ్యులు చలపతిరావు డిమాండ్ చేశారు. సిపిఐ (ఎంఎల్ )న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని అబ్బుస్ ఫంక్షన్ హాల్ లో భారత రాజ్యాంగం ఆదివాసుల హక్కులు శాంతి చర్చలు అనే అంశాలపై బుధవారం సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ సభ్యులు మండల వెంకన్న అధ్యక్షత వహించగా చలపతిరావు మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం భారత రాజ్యాంగ వ్యతిరేక శక్తిగా పనిచేస్తున్నదని విమర్శించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సాధినేని వెంకటేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే గోవర్ధన్, రాష్ట్ర నాయకులు ఆవునూరి మధు, గౌని ఐలయ్య, ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ముక్తి సత్యం, ఇనాం సంస్థ నాయకులు జుబేర్ సుభాన్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా వెంటనే ఇవ్వాలి : బిఆర్ఎస్



**ప్రజాపక్షం/ నర్సంపేట :** రైతులకు రైతు భరోసాను వెంటనే ఇవ్వాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ అన్నారు. బుధవారం బిఆర్ఎస్ మండల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన తరువాత రైతు భరోసా ఎకరాకు రూ 15 వేలు ఇస్తామని చెప్పి ఇవ్వకుండా మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికి రైతులకు రైతు భరోసా ఎకరాకు రూ 19 వేలు బాకీ ఉందని, వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఈర్ల నరసింహారాములు, మోతే జైపాల్ రెడ్డి, మోతే పద్మనాభా రెడ్డి, కోడారి రవి, మోటూరి రవి, కందుల రాజిరెడ్డి, సంగెం శ్రీకాంత్ ఉన్నారు.

## ప్రైవేట్ విద్యాసంస్థల అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలి



**ప్రజాపక్షం/ నర్సంపేట:** ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలని, ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలకు తొత్తుగా వ్యవహరిస్తున్న డీఈవో, ఇతర విద్యాధికారులపై చర్యలు తీసుకోవాలని యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మొగిలిచర్ల సందీప్, పిడిఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షులు కొమ్ముక రవి, ఎంఎస్ఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చింతం సిద్దూలు డిమాండ్ చేశారు. నర్సంపేట పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రైవేట్ విద్యాసంస్థల ఆగడాలను అరికట్టడంలో ప్రభుత్వం విఫలమయ్యారన్నారు. కార్యక్రమంలో స్వాతిక, కీర్తన, అలేఖ్య, సిద్దు, ప్రభాస్, నితీష్ పాల్గొన్నారు.

## ఆధార్ సేవలు ప్రారంభం



**ప్రజాపక్షం/ నర్సంపేట :** నర్సంపేట పోస్టాఫీసులో ఆధార్ సేవలను పునః ప్రారంభించినట్లు నర్సంపేట సబ్ డివిజనల్ ఇన్స్‌పెక్టర్ సుచేందర్ తెలిపారు. ఈ సందర్భంగా సుచేందర్ మాట్లాడుతూ నర్సంపేట పోస్టాఫీసులో ఆధార్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నర్సంపేట పోస్ట్‌మాస్టర్ సుధాకర్, రాజన్, ఎంటిఎస్ రాజు, పోస్టల్ సిబ్బంది ప్రదీప్, సంపత్, షాబొద్దిన్, క్రిష్ణ కిషోర్, నాగేందర్, తిరుపతి, రవి, అనూష తదితరులు పాల్గొన్నారు.

## మోదీ పాలనలో అప్రకటిత ఎమర్జెన్సీ



**ప్రజాపక్షం/ నర్సంపేట :** మోదీపాలనలో అమలవుతున్న అప్రకటిత ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోరబోయిన కుమార స్వామి అన్నారు. నర్సంపేట పట్టణంలో సిపిఎం పట్టణ కమిటి సభ్యులు గడ్డమిది బాలకృష్ణ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. సమావేశంలో బుర్రి ఆంజనేయులు, ఎస్‌కె అన్వర్, కందికొండ రాజు, కార్తీక్, అనిల్, ఫరీద, విజయ, స్వప్న, నాగమణి, రుదాగ్రపు లక్ష్మి, శ్రీనివాసరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యారంగం నిర్వీర్యం

**ప్రజాపక్షం /చెన్నారావుపేట :** జూన్ 27న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద తలపెట్టిన ధర్నా ను విజయవంతం చేయాలని విద్యా పరిరక్షణ కమిటీ ప్రతినిధులు, డిటిఎఫ్ మండల అధ్యక్షులు అంగోతు భద్రయ్య పిలుపునిచ్చారు. బుధవారం ఆయన మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న విద్య వ్యతిరేక విధానాలతో విద్యరంగం మొత్తం నిర్వీర్యం అవుతుందన్నారు. కార్యక్రమంలో ఉమాశంకర్, యాకయ్య, కొమ్రయ్య, రవి , వెంకటేశ్వర్లు, కట్టస్వామి. మంజులరాణి తదితరులు పాల్గొన్నారు .

## మున్నూరు కాపు సంఘం ఉపాధ్యక్షుడిగా నవీన్ రాజ్

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :** మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా గోపాల నవీన్ రాజ్ ఎన్నికైన సందర్భంగా వరంగల్ రూరల్ జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు బత్తిని అఖిల్ గౌడ్, యాట ప్రవీణ్( ఆధ్వర్యములో శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గిరి, డిజే అనిల్, కొమ్ము అమర్, కోటి, సాంబ, అనిల్, క్రిష్ణ, జనక్, రాజు, ముచేల్ల పాల్గొన్నారు.

# కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో ఫలితాలు

(మొదటిపేజీ తరువాయి)

ప్రారంభించుకున్నామన్నారు. అతి త్వరలోనే గిరిజన వసతిగృహాన్ని గిరిజన ఆశ్రమ పాఠశాలగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే ప్రహరీ గోడ, ల్యాండ్ లెవలింగ్ చేయాల్సినవసరం ఉందని దీనికి త్వరలోనే ప్రతిపాదనలు పంపి మంజూరు చేయిస్తానన్నారు. ఉపాధ్యాయులు నిబద్ధతతో పని చేసినప్పుడే మెరుగైన ఫలాలు సాధించగలమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో డీఎస్ వెంకన్న, డీటీడీవో ప్రేమకళ, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, తహశీల్దారు, డీఈఓ, ఎంఈఓ, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

### ప్రజా, రైతు సంక్షేమ ప్రభుత్వం

కాంగ్రెస్ అంటేనే ప్రజా.. రైతు సంక్షేమ ప్రభుత్వమని ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. బుధవారం స్టేషన్ ఘన్‌పూర్ పట్టణ కేంద్రం శివునిపల్లిలోని వ్యవసాయ మార్కెట్ నందు రూ. 2.12 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన ఆధునిక బిగ్ కవర్ షెడ్ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్యఅతిథిగా హాజరై శిలాఫలాకాన్ని ఆవిష్కరించి ఆధునిక బిగ్ కవర్ షెడ్‌ను ప్రారంభించారు. అనంతరం ఇందిరమ్మ మైనార్టీ మహిళా పథకం ద్వారా 13 మంది క్రిస్టియన్ మైనార్టీలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 87 మందికి సీఎంఆర్ఎఫ్ లబ్దిదారులకు రూ. 24.78 లక్ష విలువైన చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఘన్‌పూర్



మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఘన్‌పూర్ వ్యవసాయ మార్కెట్‌ను మరింత అభివృద్ధి చేయాలని మార్కెట్ కమిటీ, అధికారులకు సూచించారు. శివునిపల్లిలో వ్యవసాయ మార్కెట్‌లో రూ. 2.12 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన ఆధునిక బిగ్ కవర్ షెడ్ ప్రారంభించారు. అలాగే ఇంది రమ్మ మైనార్టీ పథకం ద్వారా 13 మంది క్రిస్టియన్ మైనార్టీ మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 87 మందికి సీఎంఆర్ఎఫ్ రూ. 24.78 చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్డీవో వెంకన్న, తహసీల్దారు వెంకటేశ్వర్లు, కార్యదర్శి భాస్కర్, వైస్ చైర్మన్ ఐలయ్య, చైర్మన్ నరేందర్‌రెడ్డి, దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, రాంరెడ్డి, శ్రీనివాస్ బాబు, వెంకటేశ్వర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, సుధాకర్ పాల్గొన్నారు.

### సమీకృత డివిజన్ కార్యాలయ నిర్మాణానికి ఎమ్మెల్యే కడియం శంకుస్థాపన

పట్టణ కేంద్రంలో రూ. 26 కోట్ల వ్యయంతో నిర్మించనున్న సమీకృత డివిజనల్ లెవల్ ఆఫీసర్ కాంప్లెక్స్ నిర్మాణానికి సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేసిన శిలాఫలకాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధికారులు, స్థానిక నాయకులతో కలిసి నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా తొందరగా పనులు ప్రారంభించి నిర్మాణం పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఆర్డీవో డీఎస్ వెంకన్న, తహసీల్దారు వెంకటేశ్వర్లు, మార్కెట్ చైర్ పర్సన్ లావణ్య శిరీష్‌రెడ్డి బెలిదె వెంకన్న వెంకటేశ్వర్‌రెడ్డి, కిషన్, రాజు, వెంకటయ్య, పాషా, రాజేష్‌నాయక్, గన్ను నర్సింహులు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# 27న ప్రెస్‌క్లబ్‌లో పివి జయంతి

### ఆయుర్వేద వైద్యులు పాములపర్తి రామారావు




ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : మాజీ ప్రధాని పీవి నర్సింహారావు జయంతిని పురస్కరించుకొని ఈ నెల 27 న హనుమకొండ బాలసముద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో సీడీ ఆవిష్కరణ ఉంటుందని ప్రముఖ ఆయుర్వేద వైద్యులు పాములపర్తి రామారావు తెలిపారు. హనుమకొండ బాలసముద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రామారావు మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్ నుంచి ప్రముఖ గాయకులు వస్తారని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సాహితీ ప్రియులు, కవులు కళాకారు లు, సంగీత ప్రియులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# పొడిచెట్టి విష్ణువర్ధన్‌కు మానవతావాది అవార్డు



ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ : శ్రీశాంతి కృష్ణ సేవా సమితి పక్షాన డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్‌కు అత్యున్నత మానవతావాది అవార్డును ప్రధానం చేసినట్లు శ్రీశాంతి కృష్ణ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ వంగాల శాంతి కృష్ణ ఆచార్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్ నగరానికి చెందిన శ్రీ శాంతి కృష్ణ సేవా సమితి స్థాపించి 40 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా విశ్వకళా వైభవం పేరుతో అంతర్జాతీయ సాంస్కృతిక కార్యక్రమాలను రెండు రోజుల పాటు ఇటీవల హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో రాజకీయ ప్రముఖులు,అధికారులు, అనధికారుల సమక్షంలో వైభవంగా నిర్వహించామని శాంతి కృష్ణ తెలిపారు. ఈ మేరకు కాకతీయ విశ్వవిద్యాలయంలో విష్ణువర్ధన్‌ను ఘనంగా సత్కరించి ప్రశంసా పత్రంతో పాటు అవార్డును ప్రధానం చేసినట్లు తెలిపారు.

# హనుమకొండలో గుట్కా ప్యాకెట్ల పట్టివేత




ప్రజాపక్షం/వరంగల్ క్రైం : ఎన్ఫోర్స్ మెంట్ తనిఖీలో భాగంగా బుధవారం హనుమకొండ కాపు వాడలోని కోటగిరి బిక్షపతి తండ్రి రమణయ్య కిరాణం షాపులో తనిఖీ చేయగా 12,200 రూపాయల విలువగల ప్రభుత్వ నిషేధిత పొగాకు ఉత్పత్తుల దొరకగా వాటిని స్వాధీనం చేసుకొని సదరు బిక్షపతి పై కేసు నమోదు చేసినారు. ఈ తనిఖీలలో హనుమకొండ ఎస్ఐ కే. కిషోర్, వారి సిబ్బంది అయిన రహూఫ్,అశోక్, భాస్కర్ పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలి : జక్కిడి

ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి : జిల్లాలో యూత్ కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలని రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జీ ఖలీద్ హమీద్ అన్నారు. బుధవారం జనగామ జిల్లా యువజన కాంగ్రెస్ ఎగ్జికూటీవ్ సమావేశం జరిగింది. సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. జిల్లాలో యూత్ కాంగ్రెస్‌ను బలోపేతం చేయడం కోసం ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలన్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు క్రాంతి, ప్రధాన కార్యదర్శి రాకేష్ కృష్ణన్,



జనగామ, స్టేషన్‌ఘనపూర్, పాలకుర్తి నియోజకవర్గ అధ్యక్షులు కర్ర సంతోష్‌రెడ్డి, విజయ్, రాజేష్ నాయక్, ప్రకాష్ యాదవ్, అబ్బాస్, సుమన్, బాలరాజు, స్టాలిన్, అజయ్ రఘు,. పవన్, అరవింద్ పాల్గొన్నారు.

# పాత్రికేయుడు శ్రీకాంత్‌రెడ్డిపై దాడి హేయం

### బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రమణారెడ్డి

ప్రజాపక్షం/వెంకటాపూర్ (రామప్ప) : తాడ్వాయి మండలములో ఇందిరమ్మ ఇండ్ల వ్యవహారంలో అవకతవకలు జరిగాయని వార్త ప్రచురణ చేసినందుకు జీర్ణించుకోలేని కాంగ్రెస్ నాయకులు ఆంధ్రజ్యోతి రిపోర్టర్ శ్రీకాంత్ రెడ్డిపై దాడి చేయడం బాధాకరం అని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో పత్రికా విలేకరుల సమావేశంలో మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి మాట్లాడుతూ శ్రీకాంత్ రెడ్డి పై దాడి చేయడం హేయమైన చర్య అని ఈ దాడిని మండల పార్టీ పక్షాన



తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు సాద యాదగిరి, భాష వేణి జ్ఞానేందర్, గడ్డమీద దేవేందర్, మాజీ ఎంపీటీసీలు దగ్గు ప్రభాకర్‌రావు, పివీరమల్లుగౌడ్, ఎస్సీ సెల్ ములుగు జిల్లా అధ్యక్షులు రామిండ్ల రాజేందర్ పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలకు దూరం

### పాఠశాలల విద్యార్థులకు అవగాహన



ప్రజాపక్షం/వేలేరు : మాదకద్రవ్యాల దుర్వినియోగంతో యువత భవితవ్యం అంధకారమవుతోందని వేలేరు ఎస్ఐ సురేష్ అన్నారు. మిషన్ పరివర్తన నషాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారంవేలేరు మండల కేంద్రంలోని వివిధపాఠశాలల విద్యార్థులు,ఉపాధ్యాయులు గ్రామస్తులతోకలిసి గ్రామంలో మాదక ద్రవ్యాల అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈసందర్భంగా అంబేద్కర్ చౌరస్తాలో మానవహారం నిర్వహించి మాదకద్రవ్యాలైన డ్రగ్స్,గంజాయి,కొకైన్ తదితర మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు కార్యక్రమంలో వివిధ పాఠశాలల విద్యార్థులు,ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి

ప్రజాపక్షం/జఫర్‌గడ్: ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం గ్రామాలలోని ప్రతి ఒక్కరు కృషి చేయాలని పాఠశాల హెచ్ఎం సీతారామయ్య అన్నారు. బుధవారం మండలంలోని తమ్మడపల్లి జి ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు ఇదే గ్రామానికి చెందిన గుండెబోయిన సతీష్ టై, బెల్ట్‌లను పంపిణి చేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో జరిగిన సమావేశంలో హెచ్ఎం సీతారామయ్య మాట్లాడుతూ సతీష్ రూ.7వేల విలువైన టై, బెల్ట్‌లను 105 మంది విద్యార్థులకు అందించడం జరిగిందన్నారు. ప్రైవేట్ పాఠశాల కంటే ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో బోధనలు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాధవ్, ఆరోగ్య రెడ్డి, సంపత్‌కుమార్, రవీందర్‌రెడ్డి, ఉమా మహేశ్వరి, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# ఒగ్గు కళాకారుల సమస్యలు పరిష్కరించాలి


ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి: ప్రభుత్వ బాషా సాంస్కృతిక శాఖ, జిల్లా ఒగ్గు బీర్ల కళాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఒగ్గు కళా వికాసం భవిష్యత్తు ప్రణాళిక అనే అంశంపై సదస్సు, ఒగ్గుకల మహోత్సవం కార్యక్రమం పట్టణంలోని ఎస్ఎంఆర్ గార్డెన్స్‌లో నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ఒగ్గుబీర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఒగ్గు ధర్మయ్య, ప్రధాన కార్యదర్శి రవి, జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు కంచ రాములు హాజరవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒగ్గు బీర్ల కళాకారులు, పూజారులు కేవలం వృత్తిని నమ్ముకుని జీవిస్తున్నారని వారికి ఆరోగ్యభీమా, జీవిత



భీమా కల్పించాలని, రూ.6వేలు వృద్ధ కళాకారులకు పెన్షన్ అందించాలని, తదితర సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మల్లేశం, వీరస్వామి, సిద్దులు, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక





ప్రజాపక్షం/రఘునాథపల్లి: ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని హరిద్వార్‌లో ఈనెల 28 నుండి జులై 1 వరకు జరిగే అండర్ 18 జాతీయ కబడ్డి చాంపియన్ షిప్ 2025 (బాలుర, బాలికల) పోటీలకు సంతోష, జస్వంత్‌లు జిల్లా నుండి ఎంపికైనట్లు కబడి అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వైకుమారేగౌడ్, కార్యదర్శి గట్టయ్య, కోశాధికారి ఉప్పలయ్యలు తెలిపారు.

# జర్నలిస్టుపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

## జర్నలిస్ట్ సంఘాల వినతి

**ప్రజాపక్షం/మంగపేట:** తమకు వ్యతిరేకంగా వార్తలు రాస్తున్నాడనే నెపంతో ములుగు జిల్లా తాడ్వాయి మండలం నార్లపూర్ గ్రామానికి చెందిన రిపోర్టర్ శ్రీకాంత్‌రెడ్డిపై అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు హత్యాయత్నానికి పాల్పడిన ఘటనను మంగపేట మండల జర్నలిస్ట్ యూనియన్ తీవ్రంగా ఖండించారు. సీనియర్ జర్నలిస్ట్ ఎర్రంస్వామి మాట్లాడుతూ ఘటనకు మంత్రి సీతక్క బాధ్యత వహించాలని, ఇలాంటి ఘటనలు జరుగకుండి దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. జర్నలిస్టు శ్రీకాంత్‌రెడ్డిపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు, లేనట్లయితే తమ యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో ధర్మపురి శ్రీను, మేడ ఆదినారాయణ, వడ్లకొండ వీరయ్య, కురిమిళ్ల శ్యాం వడ్లకొండ శ్రీను, ఇప్పలపెల్లి రమేష్, పవన్, నరేష్, మధుకర్, మహేష్, నూతి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

**జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** ములుగు జిల్లా తాడ్వాయి విలేఖరి శ్రీకాంత్రెడ్డిపై కాంగ్రెస్ నాయకులు దాడి చేయడం హేయమైన చర్య అని భూపాలపల్లి జిల్లా కేంద్రం జర్నలిస్టులు మండిపడ్డారు. ఆయనపై దాడిని నిరసిస్తూ జిల్లా కేంద్రం లోని అంబేద్కర్ కూడలీలో నల్ల బ్యాడ్జీలు ధరించి బుధవారం ఆందోళన చేపట్టారు. అనంతరం అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ ను కలిసి దాడికి పాల్పడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ విజ్ఞప్తిచేశారు. కార్యక్రమంలో జర్నలిస్టులు క్యాతం సతీష్ కుమార్, మంతేన సమ్మయ్య, సారేశ్వర్రావు, రవి భాస్కర్, తిక్క ప్రవీణ్, సామల శ్రీనివాస్, చెరుకు సుధాకర్, ఎడ్ల సంతోష్, శేకర్, కడ పాక రవి, అంబాల సంపత్, రడపాక రమేష్, చేని శ్రీనివాస్, వనం విజయ్ కు మార్, రమేష్, రాజు, సుమన్, రాజశేఖర్ పాల్గొన్నారు.





**వాజేడు :** తాడ్వాయి మండలానికి చెందిన ఆంధ్రజ్యోతి విలేకరి శ్రీకాంత్‌రెడ్డి దాడి ఘటనను వాజేడు జర్నలిస్టులు తీవ్రంగా ఖండించారు. టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెనుమల్ల రామకృష్ణారెడ్డి ఈ సంఘటనను ఖండిస్తూ జర్నలిస్టులకు మద్దతు తెలుపుతూ విలేకరిపై జరిగిన దాడి దురదృష్టకరమని, అవినీతి అక్రమాలను వెలుగులోకి తీసుకొచ్చే జర్నలిస్టులపై రాజకీయ పార్టీ ముసుగులో ఉన్న రౌడీల దాడులు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. దాడిపి ఖండిస్తూ వాజేడు ఎస్సై జక్కుల సతీష్, తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

# విద్యుదాఘాతానికి గురై వృద్ధురాలు, పశువులు మృతి



**ప్రజాపక్షం/వాజేడు :** విద్యుత్ ఘాతానికి గురై ఓవృద్ధురాలు, నాలుగు పశువులు మృతిచెందిన సంఘటన వాజేడు మండలంలో బుధవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని చెరుకూరు చెందిన బండి రాజమ్మ(65) మోతుకులగూడెంలోని తమసొంత పొలంలో ఉన్నటువంటి చింత చెట్టును నరుకుతున్న సమయంలో చింతచెట్టు కొమ్మ ఇరిగి త్రీఫేస్ లైన్ విద్యుత్ తీగలపై పడిపోవడంతో పక్కనే ఉన్న రాజమ్మ, నాలుగు పశువులు విద్యుత్ ఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందింది. గ్రామస్తుల సమాచారంతో సంఘటన స్థలానికి వాజేడు సెకండ్ ఎస్సై కాంతారావు వివరాలు సేకరించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏటూర్ నాగారం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతురాలు కొడుకు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడతామని ఎస్ఐ తెలిపారు. మృతురాలికి భర్త, కొడుకు కూతురు, కోడలు, మనవాళ్లు ఉన్నారు. ఈసంఘటనతో చెరుకూరు గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# వరంగల్ సిపి పోలీస్ స్టేషన్ల తనిఖీ



**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండల కేంద్రంలోని పోలీస్ స్టేసన్‌ను వరంగల్ సీపీ సన్‌ప్రీత్ సింగ్ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులు, రిసెప్షన్, లాకప్, మేన్ బ్యారక్, టెక్నికల్ రూం, పరిసరాలను సీపీ పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడి వారి విదులకు సంబందించిన సూచనలు చేశారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతర ఆయన మాట్లాడుతూ ఎల్లవేళలా ఫిర్యాదులను స్వీకరించడం, బాధితుల ఫిర్యాదులపై సత్వరమే స్పందించి పరిష్కరించాలని ఆదేశించారు. గ్రామాలలో సీసీ కెమెరాలను అమర్చేవిధంగా ప్రజలను చైతన్య పరచాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలని హెచ్చరించారు. ఆయన వెంట డీసీపీ రాజమహేంద్ర నాయక్, వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య, సీఐ జానకిరామ్ రెడ్డి, ఎస్ఐలు దూలం పవన్‌కుమార్, యాకూబ్ హుస్సేన్, లింగారెడ్డి, సిబ్బంది రాజ్‌కుమార్, సోంరెడ్డి, యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**ప్రజాపక్షం/గూడూరు :** మాదకద్రవ్యాలపై గూడూరులోని అరబిందో హస్కూల్, జెడ్‌పిహెచ్ఎస్ బాలుర హైస్కూల్, బ్రాహ్మణపల్లిలోని కెజిబివి విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. జిల్లా ఎస్‌పి సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు నార్కోటిక్స్, డ్రగ్స్ వారోత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గూడూరు సిఐ సూర్యప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థులు, యువత మాదకద్రవ్యాల జోలికి పోకుండా చదువు, క్రీడలపై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గూడూరు ఎస్ఐ బి.గిరిధర్‌రెడ్డి, పిఎస్ సిబ్బంది, పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులను వంచించినందుకు సంబరాలా?

## మాజీ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వంకు సంబరాలు చేసుకునే నైతిక హక్కు లేదని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. బుధవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకాలు సంబరాలు చేసుకోవడంలో అర్థం లేదని ఎద్దేవ చేశారు. రైతులకు వరంగల్ డిక్లరేషన్ ప్రకారం ఎకరానికి 15వేల రైతు భరోసా అందించాల్సింది పోయి 12,000 అందిస్తూ సంబరాలు ఎలా చేసుకుంటారని ప్రశ్నించారు.

### పత్రికా స్వేచ్ఛను హరిస్తున్న ప్రభుత్వం

కాంగ్రెస్ నాయకులు చేస్తున్న అవినీతిపై ప్రశ్నించిన విలేకరిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నానని గండ్ర అన్నారు. ములుగు జిల్లా తాడ్వాయి మండల విలేకరి శ్రీకాంత్ రెడ్డిపై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చేసిన దాడిని బిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. ములుగు ఎస్పీ ఈ సందర్భంగా ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని కోరారు. సమావేశంలో కటకం జనార్ధన్, సెగ్గం వెంకటరాణి సిద్ధు, నూనె రాజు, లక్ష్మీనరసింహారావు, సిద్ధు, దార పూలమ్మ, మౌనిక బానోతు రజిత, పూర్ణచందర్ హరీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలి



## టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీరెడ్డి

**ప్రజాపక్షం/తొర్రూరు :** ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరాజేందర్‌రెడ్డి అన్నారు. పట్టణ కేంద్రంలోని నూతనంగా ఏర్పాటు చేసిన న్యూ లైఫ్ లైన్ క్రిటికల్ కేర్ అండ్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్‌ను బుధవారం డిఎంహెచ్‌ఓ భూక్య రవితరాథోడ్‌తో కలిసి ఝాన్సీ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ గుగులోతు సురేశ్‌నాయక్, ప్రముఖ డాక్టర్లు కె.రాజేందర్‌రెడ్డి, యాదగిరిరెడ్డి, కిరణ్‌కుమార్, రాంనర్సయ్య, స్వరూప్‌కుమార్, రాజు, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, నాయకులు గంజి విజయపాల్‌రెడ్డి, పెదగాని సోమయ్య, చాపల బాపురెడ్డి, పింగిలి ఉష, చెవిటి సధాకర్, పెరటి యాకూబ్‌రెడ్డి పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలకు పరామర్శ

మండల కేంద్రంలో పలువురిని ఝాన్సీరెడ్డి పరామర్శించారు. ఎస్సీ కాలనీలో మంగళపల్లి సోమలక్ష్మి, ఎర్ర రాములు ఇటీవల మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. 12వ వార్డులో ములుకుంట్ల నర్సయ్య ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అమ్మాపురం గ్రామంలో మాచర్ల కిరణ్ అనారోగ్యంతో బాధపడుతుండగా పరామర్శిం చి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. గుర్తూరు గ్రామంలోని పంజాల రాజు తాడి చెట్టుపై నుంచి పడి గాయపడగా, కక్కెర్ల శ్రీకాంత్ యాక్సిడెంట్‌లో గాయపడగా పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. సందర్భంగా ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఏ కష్ట మొచ్చిన తమ దృష్టికి తీసుకురావాలన్నారు.

# 5570 భూభారతి దరఖాస్తులు

## తహసీల్దార్ షేక్ ఇమామ్ బాబా



**ప్రజాపక్షం/చిట్యాల :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి రెవెన్యూ సదస్సులలో దరఖాస్తులను పరిశీలించి ఆగస్టు 14 గు నుండి రైతులకు పట్టా పాస్ పుస్తకాలు అందిస్తామని తహసీల్దార్ షేక్ ఇమామ్ బాబా తెలిపారు. బుధవారం చిట్యాల మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ షేక్ ఇమామ్ బాబా మాట్లాడుతూ భూభారతి రెవెన్యూ సదస్సులలో రైతులు రెవెన్యూ అధికారులకు చిట్యాల మండల వ్యాప్తంగా 5570 దరఖాస్తులు చేసుకున్నారన్నారు. ప్రజల సమస్యల పట్ల రెవెన్యూ సిబ్బంది సమన్వయంతో పని చేస్తుందని దీనికి మండల ప్రజలందరూ సహకరించాలన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ఇసుక రవాణా చేస్తున్న వ్యక్తిపై కేసు

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** మండలంలోని ఓ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ఓ వ్యక్తి తన ట్రాక్టర్‌తో ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తుండగా ఏఎస్ఐ కట్టుమల్లు, కానిస్టేబుల్స్ సురేష్, సాయి కుమార్‌లు ట్రాక్టర్‌ను పట్టుకుని బుధవారం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఫతేశాపూర్ గ్రామానికి చెందిన ఉప్పోజు దామోదర్ అనే వ్యక్తి తన ట్రాక్టర్‌తో ఎలాంటి అనుమతులు లేకుండా ఇబ్రహీం పూర్ గ్రామ శివారులోని కమ్మరి వాగు నుండి కొత్త షాపూర్ గ్రామానికి ఇసుకను అక్రమంగా రవాణా చేస్తుండగా పోలీసులకు పక్క సమాచారం మేరకు ట్రాక్టర్‌ను పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించి సంబంధిత వ్యక్తిపై కేసు నమోదుచేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ దూదిమెట్ల నరేష్ పేర్కొన్నారు.

# విద్యా పరిరక్షణ కమిటీ ధర్నా

**ప్రజాపక్షం/పాలకుర్తి:** ఈనెల 27న హైదరాబాద్‌లో ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ రూపొందించిన కరపత్రాన్ని విద్యా పరిరక్షణ కమిటీ నాయకులు బుధవారం మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యపట్ల నేరపూరిత నిర్లక్ష్యాన్ని వహిస్తూ ప్రైవేట్ కార్పొరేట్ విద్యను ప్రోత్సహిస్తున్నారన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారానికి చేపట్టే ఈ ధర్నాకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాపరిరక్షణ కమిటి జిల్లా బాధ్యులు షరీఫ్, అశోక్, శేషగిరి రావు, మండల బాధ్యులు శ్రీనివాస్, వెంకట నరసయ్య, శ్రీనివాస్, బుచ్చయ్య, శ్రీనివాస్, ఎన్ శ్రీనివాస్, విజయేందర్, విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## టిజిఆర్ఎస్‌లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలి

**ప్రజాఫక్షం/ సంగారెడ్డిప్రతినిధి :** టీజిఆర్ ఎస్ జహీరాబాద్ హోతి కేలో ఈ ఆకాడమిక్ సంవత్సరమునకు మిగులు సీట్లు ఉన్నాయని, 6వ తరగతిలో 9 ఖాళీలు, 8 వ తరగతిలో 3 ఖాళీలు, 8 వ తరగతిలో 3 ఖాళీలు ఉన్నాయని ప్రిన్సిపాల్ తెలిపారు. వాటి భర్తీ చేయుటకు అర్హత గల విద్యార్థులు ఆప్లై చేసుకోవాలని, పరీక్ష మెరిట్ ద్వారా విద్యార్థులను ఎంపిక చేస్తారని ప్రిన్సిపాల్ తెలిపారు. దరఖాస్తు చేసుకోవడానికి గురువారం సాయంత్రం 4.30 నిమిషాల వరకు గడువు పెట్టారు. పరీక్ష శుక్రవారం నాడు ఉదయం 11.00 నుండి 12.00 గంటల వరకు పాఠశాలో నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి హరీశ్‌రావు



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** సిద్దిపేట అర్బన్ మండలంలోని నాంచార్‌పల్లి గ్రామ మాజీ ఎంపిటిసి బోనాల రంగం భార్య అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అదే గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకుడు నర్సింలు కుటుంబాన్ని పరామర్శించి అర్థిక సహాయం అందించారు. మాజీ వార్డు సభ్యుడు గణేష్ తండ్రి చక్రపాణి రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. సిద్దిపేట పట్టణానికి చెందిన బిజెపి పార్టీ మాజీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు మోహన్ రెడ్డి తండ్రి ఇటీవల మరణించగా వారి కుటుంబంను,కాంగ్రెస్ నాయకుడు మిద్దె రవి తల్లి మృతి చెందగా వారి కుటుంబాన్ని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారితోపాటు మాజీ ప్రతినిధులు,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇరిగేషన్ అధికారులు వందల కోట్లతో పట్టుబడుతున్నారు

మెదక్ ఎంపి రఘునందన్‌రావు



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్ః** ఇరిగేషన్ అధికారులు వందల కోట్లతో పట్టుబడుతున్నారని,ఎసి కార్యాలయాలల్లో కూర్చుని రైతులకు నీళ్ల ఇవ్వడం లేదని ఇరిగేషన్ అధికారులపై మెదక్ ఎంపి మాధవనేని రఘునందన్‌రావు తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. సిద్దిపేట జిల్లా చిన్నకోడూర్ మండలం చందులాపూర్ గ్రామ పరిధిలోని రంగనాయక సాగర్ వద్ద దుబ్బాక నియోజకవర్గంలోని మల్లన్నసాగర్ 12వ ప్యాకేజ్ పనులపై ఇరిగేషన్ అధికారులు,మెగా కంపనీ ప్రతినిధులతో ఎంపి రఘునందన్‌రావు,దుబ్బాక ఎంఎల్ఎ కొత్త ప్రభాకర్‌రెడ్డిలు బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపి రఘునందన్‌రావు మాట్లాడుతూ 18నెలలైనా అధికారులు,ప్రజా ప్రతినిధులతో ఎందుకు సమీక్ష సమావేశం నిర్వహించలేదని,జీతాలు తీసుకోవడం లేదా అని అధికాలరులను ప్రశ్నించారు. నెల రోజుల్లో సిద్దిపేట,దుబ్బాక,గజ్వేల్ నియోజకవర్గాలలో మిగిలిపోయిన పనులను పూర్తిచేసి రైతులకు సాగు నీరు అందించాలని ఆదేశించారు. 2022లో పనులకు శంకుస్థాపన చేసి నేటి వరకు రైతులకు ఎందుకు సాగు నీరు ఇవ్వలేదని అధికారుల తీరుపై అగ్రహం వ్యక్తం చేశారు.

## తొగర్‌పల్లి అంగన్వాడీలో బాల మేళా

హాజరైన ఆత్మకమిటీ చేర్మెన్ వై .ప్రభు

**ప్రజాఫక్షం/కొండాపూర్ :** మండల పరిధిలోని తొగర్ పల్లి అంగన్వాడీ కేంద్రంలో బుదవారం బాల మేళా సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆత్మ కమిటీ చైర్మన్ వై. ప్రభు హాజరై మాట్లాడుతూ అంగన్వాడీ చిన్నారులకు ఇలాంటి బాలమేళా సదస్సులు నిర్వహించడం పట్ల వారికి చదువుతో పాటు ఆట పాటలపై అవగాహన కలిగి ప్రత్యేక శ్రద్ద వహిస్తారని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో ఇలాంటి బాలమేళ సదస్సుల నిర్వహించడం విద్యార్థులకు ఎంతో దొహదపడతాయన్నారు. వయసు లోనే విద్యార్థులకు వివిద అంశాల పట్ల అవగాహన కలిగి భవిష్యత్తులో పై చదువులకు ఆసక్తి చూపుతారని తెలిపారు. ప్రతి రోజు అంగన్వాడి పిల్లలకు అందించే పూర్వ ప్రాథమిక విద్య ఆట పాటలతో స్వేచ్ఛ పూరిత వాతావరణంలో పిల్లలకు ఏ విధంగా ఉంటుందో చక్కని ప్రదర్శన ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమం ద్వారా పిల్లలు ఏలంటి ప్రతిభ కనబరుస్తారు అని వారికి తెలియజేయడం జరిగింది. తల్లి దండ్రులు చేత ఆటలు ఆడించి సొంత అనుభవాలకు అవకాశం ఇవ్వడం ద్వారా తల్లిదండ్రులు చాలా సంతోషం వ్యక్తం చేశారు. టీఎల్ఎం ప్రదర్శన చేశారు.



ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మేన్ వై ప్రభు మండల ఎంఈఓ ,సీడిపిఓ చంద్రకళ, సూపర్వైజర్లు విమల శైలజ ,టీచర్స్ స్వప్న, సుశీల లలిత ,ఆరుణ, అనసూయ ,భ్రమరాంబ ,ప్రేమల మార్తమ్మ ,మాలతీ ,చంద్రకళ, అంగన్వాడీ చిన్నారులు వారి తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పోస్టలను భర్తీ చేయండి

బిఅర్ ఎస్ నాయకులు డిమాండ్ .

**ప్రజాపక్షం / హుస్నాబాద్ :** హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న వివిధ క్యాటగిరిల్లో ఖాళీగా ఉన్న వైద్య సిబ్బంది ఖాళీలను వెంటనే భర్తి చేయాలని బిఅర్ ఎస్ పార్టీ అధికార ప్రతినిధులు ఐలేని మల్లికార్జున్‌రెడ్డి, సుద్దాల చెంద్రయ్యలు డిమాండ్‌చేశారు. బుధవారం హుస్నాబాద్ లో ఏర్పటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి ఈ ప్రాంత ప్రజలకు ఒకైక అతి పెద్ద ప్రభుత్వ దావాఖాన హుస్నాబాద్ ప్రభుత్వం ఆసుపత్రి మాత్రమేనని అందువల్ల ఈ ప్రాంత ప్రజల అరోగ్య సమస్యలను దృష్టి పెట్టుకుని ఖాలీలను భర్తి చేసి అన్ని విభాగాల వైద్య పరీక్షలు చేసుకునే అవకాశం కల్పించాలని వారు ప్రభుత్వాని కోరారు. హుస్నబాద్ ప్రభుత్వా ఆసుపత్రి గత కొన్ని ఏళ్లుగా పక్క భవనం అన్ని హంగుళాలతో ఉన్నప్పటికి అందులో సరైన సిబ్బంది లేక పోవడం ప్రజలకు తీవ్ర ఇబ్బందుల కలుగుతున్నాయని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభకర్ ప్రత్యేక దృష్టి సారించి సిబ్బంది నియామాకానికి సహకరించాలని వారు కొరారు. ఈ సమావేశంలో నాయకులు పాకాల శ్యాంసుందర్‌గౌడు, పట్టణయూత్ అధ్యక్షులు మ్యాకల వికాశ్‌యాదవ్, సునిత , రాజిరెడ్డిలుయ పాల్గోన్నారు.

## సమయపాలన పాటించని వైద్యాధికారులపై చర్యలు తప్పవు

- సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలని జిల్లా కలెక్టర్ హైమావతి వైద్యాధికారులను ఆదేశించారు. బుధవారం సిద్దిపేట సమీకృత కలెక్టరేట్‌లో జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వివిధ ఆరోగ్య సేవలపై జిల్లా కలెక్టర్ హైమావతి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ క్షయవ్యాధి కార్యక్రమంలో భాగంగా టిబి ముక్తి అభియాన్ పై జిల్లాలో చేపడుతున్న ఆరోగ్య సేవల గురించి, ప్రోగ్రామ్ అధికారి ద్వారా వివరాలు అడిగి తెలుసుకున్నారు. మాత, శిశు, సంరక్షణ కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీ నమోదు దగ్గర నుండి ప్రసవం అయ్యేంత వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎప్పటికప్పుడు వైద్యాధికారులు సమీక్షలు నిర్వహించుకోని మాతశిశు మరణాలు, ఆపరేషన్ ప్రసవాలు తగ్గించవచ్చునన్నారు. రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమంలో భాగంగా వేల్ఫేర్ హాస్టళ్లలో ప్రత్యేక ఎనిమియాహా స్కీనింగ్ టెస్టుల నిర్వహించాలని,అన్ని పాఠశాలల్లో, హాస్టళ్లలో క్షేత్ర స్థాయిలో ఉన్న ప్రజలకు ఆరోగ్య సిబ్బందితో పాటు పంచాయితీరాజ్ సిబ్బందితో కలసి వర్షాకాలంలో సంబంవించే ఆరోగ్య సమస్యలపై, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాలపరిశుభ్రత. లోపించటం వల్ల సంబంవించే సీజనల్ వ్యాధులు డయేరియా, మలేరియా. ఫైలేరియా. మెదపువాపు, డెంగ్యూ, మొదలగు వ్యాధులుప్రభలకుండ తీసుకోవాల్సిన జాగ్రత్తలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ముఖ్యంగా హాస్టళ్లలో వేడిచేసి చల్చార్చిన సురక్షితమైన నీటిని, వేడివేడి ఆహారపదార్థలను అందించాలన్నారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రతిరోజు రక్త నమునాలను సేకరించి టి హబ్ కు పంపిస్తూ వాటిపై రెగ్యులర్ మానిటరింగ్ చేయాలని వైద్యాధికారులకు సూచించారు. వ్యాధి నిరోదక టికాల్లో అర్హులైన పిల్లలందరికి 100 శాతం టీకాలు వేయించాలన్నారు. వివిధ ఆరోగ్య కార్యక్రమాల పని తీరు మెరుగుపర్చుకోవాలన్నారు. జిల్లాను అన్ని ఆరోగ్య కార్యక్రమాల సేవలో మొదటి స్థానంలో నిలిపేందుకు సిబ్బంది కృషిచేయాలన్నారు. తాను అకస్మీక తనిఖీలకు ఆసుపత్రులకు వస్తానని , సమయ పాలన పాటించాలని, పాటించని వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో డిఎంహెచ్ఓ పల్వాన్ కుమార్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ శాంతి, అన్నపూర్ణ. రేవతి, శ్రీనివాస్, ఆనంద్, అరుణ్. విజయభాస్కర్, టిహబ్ మేనేజర్ అనిల్ కుమార్ , నవీన్‌రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మా ఊరిని పట్టించుకోండి సారూ

**ప్రజాఫక్షం/కొండాపూర్ :** కొండాపూర్ మండల పరిధిలోని మల్కాపూర్ మదిర గ్రామమైన కుతుబ్‌షాహి పేట తమ గ్రామాన్ని పట్టించుకోవాలని అధికారులను కోరుతున్నారు. తమ గ్రామంలో అభివృద్ధి కుంటు పడిందని , మా గ్రామంలోని ఎస్సీ,బీసీ ఇల్లు లేని నిరుపేదలకు ఒక్క ఇందిరమ్మ ఇల్లు కూడా మంజూరు కాలేదని కరెంటు బిల్లు కూడా చాలా మందికి మాఫీ కావడం లేదని పరిశుభ్రత లోపించిందని శానిటైజర్ సరిగ్గా లేదని మురకి కాలువలను శుభ్రం చేయడం లేదని ఆవేదన ,పరిశుభ్రత లోపించిందని శానిటైజర్ సరిగ్గా లేదని మురికి కాలువలను శుభ్రం చేయడం లేదని ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి తమ గ్రామాన్ని పరిశుభ్రతత పాటు అభివృద్ధ పథంలో నడిపించాలని కోరుతున్నారు.

## ఇసుక అక్రమ రవాణా



**ప్రజాపక్షం/కొహెడ:** వింజపల్లి గ్రామ శివారులో గల మోయ తుమ్మెద వాగు నుండి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఒకటి బొలెరో లోడ్‌తో వింజపల్లి గ్రామం నుండి చర్ల అంకిరెడ్డి పల్లి గ్రామం చిన్నకోడూరు మండలంకు అక్రమంగా ఇసుకను తీసుకువెళ్తున్నారని నమ్మదగిన సమాచారంతో కొహెడ పోలీసులు ఇసుకను పట్టుకున్నారు.బొలెరో లోడ్ తీసుకువెళ్తున్న వ్యక్తి అక్కరవేణి జంపయ్య తండ్రి రాజమౌళి వింజపల్లిను పట్టుకొని తగిన చర్య నిమిత్తం కొహెడ తహసీల్దార్‌కు అప్పగించారని పోలీసులు తెలిపారు.

## ఆయిల్‌పామ్ రైతులను నిర్లక్ష్యం చేస్తున్న బిజెపి,కాంగ్రెస్ ప్రభుత్వాలు

-మాజీ మంత్రి హరీష్‌రావు



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** అయిల్ ఫామ్ రైతుల పట్ల తీవ్ర నష్టం, నిర్లక్ష్యం చేస్తున్న కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాలపై మాజీ మంత్రి హరీష్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం సాయంత్రం సిద్దిపేట జిల్లా నర్మెట్టలో 300 కోట్లతో నిర్మిస్తున్న అయిల్‌ఫామ్ ఫ్యాక్టరీని మాజీ మంత్రి హరీష్‌రావు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం అయిల్ ఫామ్ ప్యాక్టరీ నిర్మాణం కోసం 300 కోట్లు మంజూరు చేయిందన్నారు. రైతులకు లాభాదాయక పంటలను పండాలని, అయిల్‌ఫామ్ ఫ్యాక్టరీలను సిఎం కెసిఆర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సిద్దిపేటలో 300 కోట్ల ఆసియా ఖండంలోనే అత్యున్నతి ఫ్యాక్టరీని నిర్మించినట్లు తెలిపారు. అయిల్ తయారు నుండి ఫ్యాకింగ్ వరకు ఇక్కడే ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు రంగ నాయక్ సాగర్ నుండి నీళ్లు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఏడాది 10 కోట్ల లీటర్ల నీరు సరఫరాచేస్తున్నట్లు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు వల్లనే అయిల్ ఫామ్ సాగు, ఫ్యాక్టరీ వచ్చిందన్నారు. కరువు ప్రాంతంలో అయిల్ ఫామ్ సాగు అయిదంటే కెసిఆర్ వల్లనే సాధ్యమైందన్నారు. ప్రభుత్వం జీతం వలే రైతులకు ఆదాయం లభిస్తుందన్నారు. కాంగ్రెస్ సర్కార్ అయిల్ ఫామ్‌ను నిర్లక్ష్యం చేస్తుందన్నారు. కాంగ్రెస్ వచ్చాక కొత్త గా ఎక్కడ అయిల్‌ఫామ్ సాగుచేయలేదన్నారు.

**బిజెపి దేశంలోని రైతులను చిన్నచూపు చూస్తుంది**

బిజెపి దేశంలోని రైతులను చిన్నచూపు చూస్తుందని మాజీ మంత్రి హరీష్‌రావు ఆరోపించారు. బిజెపి మూడు నల్ల చట్టాలను తెచ్చి రైతుల ఉసురు పోసుకుంటుందన్నారు. అయిల్ ఫామ్ రైతులకు తీవ్ర నష్టం చేస్తుందన్నారు. కార్పొరేట్లకు న్యాయం చేసేందుకు దిగుమతి సుంకం తగ్గించి రైతులకు అన్యాయం చేస్తుందన్నారు.ప్రతి ఏడాది లక్ష కోట్ల అయిల్ మనం దిగుమతి చేసుకుంటున్నట్లు తెలిపారు. తక్షణమే తగ్గించిన సుంకానిన కేంద్రం యదా స్థానానికి తేవాలన్నారు.

## నిజాంపేట పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఎస్‌పి



ప్రజాపక్షం/నిజాంపేట్: నిజాంపేట పోలీస్ స్టేషన్ ను బుధవారం మెదక్ జిల్లా ఎస్పీ డి.వి శ్రీనివాసరావు సందర్శించారు. స్టేషన్ లోని రికార్డులను పరిశీలించి మాట్లాడారు. సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. ప్రజలతో స్నేహపూర్వకంగా ఉండాలని తెలపడం జరిగింది. స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో పోలీసులు మర్యాదపూర్వకంగా వ్యవహరించాలన్నారు. రాత్రి వేళల్లో పెట్రోలింగ్ చేస్తూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు, దొంగతనాలు జరగకుండా చూడాలన్నారు. డ్రగ్స్, మాదకద్రవ్యాలు వంటి వాటిపై ప్రజలకు గ్రామాల్లో అవగాహన పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై బి.రాజేష్, ఏఎస్ఐ జైపాల్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్స్ కాంతారావు, ప్రసాద్, సునీత, రైటర్ రాజు, సిబ్బంది ఆమని, దయానంద్, హరీష్ ఉన్నారు.

## మాదక ద్రవ్యాలపై వ్యాసరచన పోటీలు



ప్రజాపక్షం/నిజాంపేట్: యువత మాదక ద్రవ్యాలకు బానిసై తమనిండు జీవితాలను నాశనం చేసుకోవద్దని నిజాంపేట స్థానిక ఎస్సై రాజేష్ పేర్కొన్నారు. ఈ మేరకు నిజాంపేట మండలం కల్వకుంట, రజక్ పల్లి గ్రామాల్లో గల ప్రభుత్వ పాఠశాలలో ఆంటీ డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై జైపాల్ రెడ్డి, పాఠశాలల ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న ఎస్‌సి, ఎస్‌టి కమిషన్ చైర్మన్



ప్రజాపక్షం/పాపన్నపేట: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గ భవాని అమ్మవారిని ఎస్సీ, ఎస్టీ స్టేట్ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కమిషన్ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. బుధవారం ఏడుపాయల క్షేత్రానికి వారు చేరుకోగానే ఆలయ ఈవో చంద్రశేఖర్, పూజారులు శంకర్ శర్మ, పార్థివ శర్మలు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అమ్మవారి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కమిషన్ సభ్యులు నీలిమ దేవి, రాంబాబు నాయక్, శంకర్, లక్ష్మీనారాయణ, ప్రవీణ్, లు అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం పూజారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. వీరికి ఆలయ కార్యనిర్వాహణాధికారి ఏ.చంద్రశేఖర్ ఘనంగా శాలువా తో సత్కరించారు. వీరి వెంట పాపన్నపేట్ తహిసిల్దార్ సతీష్, పాపన్నపేట్ పోలీస్, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాలన గాలికి వదిలి గ్రామపంచాయతీకి నిధులు ఇవ్వడం లేదు

### హరీష్ రావు, సునీత రెడ్డి లను విమర్శించే స్థాయి రాజిరెడ్డికి లేదు



ప్రజాపక్షం/నర్సాపూర్: నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జిగా వ్యవహరిస్తున్న ఆవుల రాజిరెడ్డి రాజకీయం పట్ల అవగాహన లేకుండా మాట్లాడుతున్నాడని బీఆర్ఎస్ పార్టీ మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ శివకుమార్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నహీముద్దీన్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భోగచంద్రశేఖర్ , సర్పంచుల ఫోరం మాజీ మండలాధ్యక్షులు జితేందర్ రెడ్డిలు అన్నారు. బుధవారం వారు నర్సాపూర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎవరినైనా విమర్శించే ముద్దు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని అన్నారు. రాజిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు అవగాహన లేకుండా మాట్లాడడం సరైన పద్ధతి కాదన్నారు. రాజిరెడ్డికి రాజకీయ అనుభవం లేదని కనీసం సర్పంచ్ , ఎంపీటీసీ, జడ్పిటిసి పదవి సైతం చేయలేదని అటువంటి వ్యక్తి మాజీ మంత్రి హరీష్ రావును , స్థానిక ఎమ్మెల్యే సునీత రెడ్డిని విమర్శించే స్థాయి లేదని అన్నారు. రాజిరెడ్డికి ప్రభుత్వం తరపున మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసే అర్హత లేదని ఏ హోదాలో భూమి పూజలు చేస్తున్నారో చెప్పాలన్నారు. అధికారులను భయభ్రాంతులకు గురి చేస్తూ రాజిరెడ్డి రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ అధికారిక కార్యక్రమాలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్యం గౌడ్, రాజేందర్ , పిల్లి ఆనంద్ కుమార్ తదితరులు ఉన్నారు.

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

### పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్



ప్రజాపక్షం/పాపన్నపేట: మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ సూచించారు. ఆయన బుధవారం పాపన్నపేట ఉన్నత పాఠశాల లో డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మత్తు పదార్థాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, విద్యార్థి దశలోనే చైతన్యవంతులై ఉండాలని సూచించారు. సెల్ ఫోన్ వినియోగాన్ని అవసరం మేరకే ఉపయోగించాలని, సైబర్ మోసాలను గుర్తించి అందరూ జాగ్రత్త పడాలని అన్నారు. అనంతరం పాఠశాల లో డ్రగ్స్ పై విద్యార్థులకు నిర్వహించిన చిత్రలేఖ నం లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయు లు మహేశ్వర్, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అమ్మవారి సన్నిధిలో ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు



ప్రజాపక్షం/పాపన్నపేట: ఏడుపాయల వన దుర్గ మాతను అమావాస్య పురస్కరించుకొని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు దర్శించుకున్నారు. వీరికి మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ళ మల్లికార్జున్ గౌడ్, ఏడుపాయల దేవాలయ మాజీ చైర్మన్ పల్లోళ్ల విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులతో కలిసి స్వాగతం పలికారు. ఆలయానికి చేరుకొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వర్షాలు సమృద్ధిగా కురిసి రైతన్నలు సంతోషంగా ఉండాలని మొక్కుకున్నట్లు వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి కార్పొరేటర్ల తో పాటు, యువ నాయకులు ఎల్లపూర్ అజయ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి..మరొకరికి తీవ్ర గాయాలు



ప్రజాపక్షం/మనోహరాబాద్: మనోహరాబాద్ మండలం లోని జీడిపల్లి గ్రామ జాతీయ రహదారి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా,మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి.పోలీసు తెలిపిన వివరాల ప్రకారం కొండాపూర్ గ్రామానికి చెందిన కుక్కదుపు మల్లేష్ ముదిరాజ్ 54 సంవత్సరాలు వ్యవసాయ పని నిమిత్తం బుధవారం పెంజర్ల యాదయ్య తో కలిసి టీవీఎస్ ఎక్సెల్ వాహనంపై మనోహరాబాద్ కి వెళుతుండగా జీడిపల్లి గ్రామ శివారులో మేడ్చల్ నుంచి నిజాంబాద్ కు వెళ్లే ఆర్టీసీ బస్సు అతివేగంగా వచ్చి టివిఎస్ ఎక్సెల్ ని ఢీకొట్టడంతో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.ఈ ప్రమాదంలో మల్లేష్ అక్కడికక్కడే మృతి చెందగా, యాదయ్యకు తీవ్రత గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి, పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. యాదయ్యకు మెరుగైన చికిత్స కొరకు సీఎంఆర్ హాస్పిటల్ కి తరలించినట్లు తెలిపారు. మల్లేష్ కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సుభాష్ గౌడ్ తెలిపారు.

## నెల గడుస్తున్నా రైతులకు జమ కాని జొన్నల డబ్బులు

### ఆందోళన చెందుతున్న రైతులు

ప్రజాపక్షం/రేగోడ్: మండల పరిధిలోని టి. లింగంపల్లి గజవాడ రేగోడ్ రైతులు నుంచి కొనుగోలు చేసిన జొన్నల డబ్బులు అకౌంట్లో జమ కాకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు రేగోడ్ మండలంలో జొన్నల పంటను రైతులు అధికంగానే పండిస్తారు ప్రభుత్వం మార్కెట్ ఆధ్వర్యంలో వ్యవసాయ సహకార సంఘాల ద్వారా జొన్నలు కొనుగోలు చేశారు రేగోడ్ కేంద్రాలుగా జొన్నలను రైతుల నుంచి కొనుగోలు చేశారు దాదాపు12,500 మెట్రి టన్నులు కొనుగోలు చేశారు నెలలు గడుస్తున్న రైతుల అకౌంట్లో డబ్బులు పడకపోవడం పై ఆందోళన చెందుతున్నారు వర్షాకాలం లో పెట్టుబడుల కోసం జొన్నల డబ్బులు వస్తాయి అనుకుంటే అకౌంట్లో జమ చేయాలని కోరుతున్నారు ఈ విషయమై పిఎసిఎస్ సిబ్బందిని ప్రశ్నించగా రేగోడ్ మండలం నుంచి 51 లారీల జొన్నలు కొనుగోలు చేయడం జరిగిందని అందులో 14లారీల లకు సంబంధించిన డబ్బులు రైతుల అకౌంట్లో జమాయితాయని అన్నారు ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి రైతుల అకౌం ట్లో డబ్బులు డబ్బులు జమ చేయాలని కోరుతున్నారు.

## సంగారెడ్డి మెడికల్ కళాశాలను సందర్శించిన వైద్య కళాశాల పర్యవేక్షణ కమిటీ



ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి : సంగారెడ్డి మెడికల్ కళాశాలను వైద్య కళాశాల పర్యవేక్షణ కమిటీ సందర్శించారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలు బోధన్ ఆసుపత్రులలో మౌళిక వసతులు మెరుగు కోసం నాణ్యమైన వైద్య విద్యను విద్యార్థులకు అందించేందుకు అవసరమైన ఆధునాతన సౌకర్యాలను కల్పించడం కోసం ప్రభుత్వం రాష్ట్రంలోని మెడికల్ కళాశాలలో వైద్య కళాశాల పర్యవేక్షణ కమిటీలను నియమించింది. సంగారెడ్డి ప్రభుత్వ వైద్య కళాశాల పర్యవేక్షణ కమిటీలో డ్రగ్ కంట్రోల్ అడ్మిన్ డిజి ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ షా నవాజ్ ఖాసీ డైరెక్టర్ జనరల్ డిసిపి నేతృత్వంలో జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య డిఎంఈ నుండి విమల థామస్ అసిస్టెంట్ డిఎం ఈ డాక్టర్ వాణి మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా సుధా మాదురి సభ్యులుగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన మెడికల్ కళాశాల పర్యవేక్షణ కమిటీ (ఎంసిఎంసి) సభ్యులు బుదవారం సంగారెడ్డి మెడికల్ కళాశాలను బోధన ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వార్డులను బ్లడ్ బ్యాంకును ఐసీయును విద్యార్థుల తరగతి గదులను ల్యాబ్ లను హాస్టల్ గదులను పరిశీలించారు. జాతీయ వైద్య ఆరోగ్య మిషన్ నిబంధనల మేరకు ఆసుపత్రిలో ఉన్న సౌకర్యాలను పరిశీలించారు. ఇంకా కావలసిన సౌకర్యాలను పరిశీలించారు. ఇంకా కావాలసిన సౌకర్యాలు కు ప్రతిపాదనలు రూపొందించారు. ఆసుపత్రిలో మెరుగైన వసతులు కల్పించి విద్యార్థులకు అవసరమైన ఆధునాతన సౌకర్యాల కల్పన కోసం అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కళాశాల ప్రిన్సిపల్ ఆసుపత్రి సూపరెండెంట్లను ఈ సందర్భంగా ఆదేశించారు. నిర్మాణంలో ఉన్న భవనాలను వెంటనే నిర్మాణం పూర్తి య్యేలా చేసి వినియోగంలోకి తేవాలని అందుకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలన్నట్లు తెలిపారు. ఆసుపత్రిలో సీసీ కెమెరాలు ఏర్పాటు విద్యార్థులకు రవాణా కోసం బస్సుల ఏర్పాటు ఆసుపత్రిలో మెడికల్ కళాశాలలో భద్రత చర్యలు చేపట్టడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ఆసుపత్రి సూపరెంటెంట్ డాక్టర్ అనిల్ కుమార్, ఆర్ అండ్ బి డి ఈ రవీందర్ రెడ్డి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బంజారా సేవ సంఘం మండల కార్యవర్గానికి సన్మానం

### సన్మానించిన ఉమ్మాజి నరేష్

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి** :ఆల్ ఇండియా బంజారా సేవ సంఘం సిరికొండ మండల కార్యవర్గాన్ని కాంగ్రెస్ యువ నాయకులు ఉమ్మాజీ నరేష్ సన్మానించారు. మండల అధ్యక్షులుగా బాదావత్ రూప్‌సింగ్‌నాయక్, ప్రధాన కార్యదర్శిగా మాలోత్ రవినాయక్, ఉపాధ్యక్షులు బాల్‌రాజ్‌నాయక్, బద్యనాయక్, కార్యదర్శిగా పీషావత్ రమేష్, సభ్యులుగా గణేష్ నాయక్‌లను మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నామన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఉమ్మాజీ నరేష్‌ను సన్మానించామన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎర్రన్న, సంతోష్‌నాయక్, చందర్‌నాయక్, శివాజీనాయక్ పాల్గొన్నారు.

## జర్నలిస్టు మృతి బాధాకరం

### ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు సంజీవ్ పార్డెమ్

**ప్రజాపక్షం / ఆర్మూర్** : పట్టణంలోని ప్రెస్‌క్లబ్ భవనంలో బుధవారం జక్క రమణయ్య చిత్రపటానికి నవనాథపురం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు సంజీవ్ పార్డెమ్ మాట్లాడుతూ రమణయ్య మృతి చాలా బాధాకరమని ఆయన మరణం తీరని లోటని, వారి కుటుంబానికి ప్రగాడ సానుభూతి తెలిపారు. టియుడబ్ల్యు ఐజెయు ద్వారా వారి కుటుంబానికి లబ్దిచేకూరేవిధంగా కృషి చేస్తానని చెప్పారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామన్నారు. వారి కుటుంబానికి ప్రగాడ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తమ్మే వినోద్, ఉపాధ్యక్షుడు గంధం చిరంజీవి, గౌరవ అధ్యక్షుడు అమృతాల శ్రావణ్, కోశాధికారి లిక్కి శ్రావణ్, సలహాదారులు మహేశ్, షికారి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి ముఖేష్, మాజీ ఉపాధ్యక్షుడు ముద్రకోల వినోద్, జర్నలిస్టులు గణేష్ గౌడ్, నితీష్, సూరిబాబు, గటాడి అరుణ్ కుమార్, నితీష్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా చూడాలి

### సబ్ కలెక్టర్ వికాస్ మహతో



**ప్రజాపక్షం/బోధన్:** వర్షకాలాన్ని దృష్టిలో పెట్టుకొని బోధన్ పట్టణంలోని నివాస ప్రాంతాల్లో నీటి నిల్వ, డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా చూడాలని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో మున్సిపల్ అధికారులు సూచించారు. బుధవారం నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని వార్డు నంబర్ పదిలోని డి40/11కాలువ, ధోబోలి గల్లీ నర్సాపూర్ రోడ్ కాలువ, వార్డు నంబర్ 12లోని శాంతినగర్ కాలువలను సబ్ కలెక్టర్ పరిశీలించారు. అనంతరం ఆయన వార్డు నంబర్ 10లోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి, లబ్ధిదారుడితో మాట్లాడారు. మరింత వేగవంతంగా ఇండ్ల నిర్మాణం పూర్తి చేసేలా చూడాలని అధికారులకు సబ్ కలెక్టర్ సూచించారు. ఆయన వెంట మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి పై విమర్శలు సహించం



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్** : నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డిపై ఏ రకమైన విమర్శలనైనా సహించేది లేదని బీజేపీ సీనియర్ నాయకులు రామ్నాథ్,తాజా మాజీ జడ్పీటీసీ తక్కల రమణ రెడ్డి తీవ్రంగా హెచ్చరించారు.బుధవారం ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ,ప్రజలు 50 వేలకు పైగా భారీ మెజారిటీతో గెలిపించిన ఎమ్మెల్యేపై కాంగ్రెస్ నాయకులు నిరాధారమైన విమర్శలు చేయడం ఎంతమాత్రం సరికాదని మండిపడ్డారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ,ప్రజాతీర్పును గౌరవించాలని,కాంగ్రెస్ నాయకులు తమ విమర్శలను తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు.అనవసరమైన ఆరోపణలతో ప్రజలకు తప్పుదోవ పట్టించే ప్రయత్నం మానుకోవాలని హితవు పలికారు.భవిష్యత్తులో ఇటువంటి విమర్శలు పునరావృతమైతే తీవ్ర పరిణామాలుంటాయని వారు హెచ్చరించారు.ఈ సమావేశంలో మెడిసమ్మ రాజు,ఒడిసెల అర్జున్,ఆకుల కార్తీక్,సుంకరి సాయి,పద్మాకర్,గిల్లి విజయ్,నరేష్,కొండాజి శ్రావణ్,గంజి రాజు,గంగాధర్,లింగయ్య,రాము,ప్రసాద్,ఈర్ల విజయ్ తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## నిర్మల్ లో ''యాంటీ డ్రగ్స్ అవగాహన''కార్యక్రమం

### విద్యార్థులకు మాదకద్రవ్యాలపై హెచ్చరిక!



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్** : నిర్మల్ పట్టణంలోని మంజులాపూర్ ఉన్నత పాఠశాలలో యాంటీ డ్రగ్స్ అవగాహన కార్యక్రమాన్ని నిర్మల్ టౌన్ పోలీసులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా నిర్మల్ గ్రామీణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కృష్ణ మాట్లాడుతూ,విద్యార్థులు చదువుపై దృష్టి సారించి,దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని సూచించారు.మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని,డ్రగ్స్ సేవించడం వల్ల ఆరోగ్యం క్షీణించి మృత్యువుకు దారితీస్తుందని హెచ్చరించారు.తమ ఇంటి చుట్టూ,పాఠశాల పరిసర ప్రాంతాల్లో ఎవరైన డ్రగ్స్ సేవిస్తున్నా లేదా అమ్ముతున్నా వెంటనే 1908 నంబర్‌కు పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.ఎవరూ కూడా డ్రగ్స్‌కు బానిస కావద్దని సూచించారు.అనంతరం గ్రామీణ ఎస్.ఐ లింబాద్రి విద్యార్థులతో డ్రగ్స్‌కు దూరంగా ఉంటామని,డ్రగ్స్ సమాచారం తెలిస్తే పోలీసులకు తెలియజేస్తామని ప్రతిజ్ఞ చేయించారు.అంతకుముందు పాఠశాలలో యాంటీ డ్రగ్స్ అవగాహన కార్యక్రమంపై విద్యార్థులకు చిత్రలేఖన పోటీ నిర్వహించారు.ఇందులో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి సిద్ధ పద్మ ఉపాధ్యాయులు సంతోష్,రాజేందర్,చట్ల శ్రీనివాస్,సురేందర్,మోరే శ్రీనివాస్,మసియుద్దీన్,ఆశా కిరణ్,విద్యా రాణి,సునీత,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## డోంకేశ్వర్ జెడ్‌పిహెచ్‌ఎస్‌లో డిఇఒ ఆకస్మిక తనిఖీ



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి** : పదో తరగతిలో తెలుగులో 8 మంది విద్యార్థులు 100 మార్కులు సా ధించడం అభినందనీయమని డీఈఓ అశోక్ అన్నారు. బుధవారం జిల్లా విద్యాశాఖాధికారి పార్శి అశోక్, డోంకేశ్వర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముఖ్యంగా పాఠశాలకు సంబంధించి మధ్యాహ్న భోజనం పథకం ఎలా ఉందో పరిశీలించి విద్యార్థు ల నుంచి అడిగి తెలుసుకున్నారు. పాఠశాలకు సంబంధించి పలు రికార్డులను పరిశీలించారు. 10వ తరగతిలో జిల్లాలోనే ఉత్తమ ఫలితాలను సాధించినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్‌కుమార్, ఉపాధ్యాయ సిబ్బందిని అభినందించారు. తెలుగులో సబ్జెక్టులో 100 కు 100 మార్కులు సాధించిన 8 మంది విద్యార్థులను అభినందించారు. తెలుగులో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేసిన తెలుగు పండితులు, కవి, రచయిత సాయిలు (సాహితీ కిరీటి) ప్రత్యేకంగా శాలువతో సన్మానించి అభినందించారు. విద్యార్థులు తెలుగులో మరిన్ని ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని విద్యాశాఖాధికారి సూచించారు. జిల్లా విద్యాశాఖ అధికారితో సన్మానం అందుకోవడం చాలా సంతోషంగా ఉందని, ఇది తన ప్రతిభను గుర్తింపు అని సాయిలు ఈ సందర్భంగా సంతోషం వ్యక్తం చేశారు. డీఈఓ మాట్లాడుతూ విద్యార్థులు చదువులో తమ లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని వాటి సాధించేందుకు పట్టుదలతో కృషి చేసి విజయం సాధించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన వసతులు ఉత్తమ నైపుణ్యం గల ఉపాధ్యాయులు ఉన్నారని, తల్లిదండ్రులు మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలు చేర్పించి వారి సేవలను ఉపయోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జైతాపూర్‌లో విద్యార్థులకు నోటు బుక్కుల పంపిణీ



**ప్రజాపక్షం/ఎడపల్లి:** నిజామాబాద్ పట్టణంలోని శబరి ఆస్పత్రికి చెందిన డాక్టర్లు శబరినాథ్, డాక్టర్ విజయలక్ష్మి లు బుధవారం ఎంపిపిఎస్ జైతాపూర్ పాఠశాల విద్యార్థులకు సుమారు 8వేల రూపాయల విలువైన ప్రింటెడ్ కాపీ రైటింగ్ పుస్తకాలు, నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్స్ ను అందచేశారు. విద్యార్థుల విద్యా అవసరాలను తీర్చడానికి, వారికి మెరుగైన అభ్యాస వాతావరణాన్ని కల్పించడానికి ఈ సహాయం అందించబడిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శబరినాథ్ కుటుంబ సభ్యులతో పాటు జైతాపూర్ పాఠశాల ప్రాథమిక ప్రధానోపాధ్యాయులు బాలేష్, ఉపాధ్యాయిని సుమలత, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా స్థాయిలో రాష్ట్ర క్రీడల ఎంపిక పోటీలు.



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్** : రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు క్రీడాకారులను ఎంపిక చేయడానికి బుధవారం నిర్మల్ పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో జిల్లా స్థాయి ఎంపిక పోటీలను నిర్వహించారు. జిల్లా యువజన,క్రీడల శాఖ ఆధ్వర్యంలో,స్పోర్ట్స్,అథారిటీ ఆఫ్ తెలంగాణ వైస్ చైర్మన్,మేనేజింగ్ డైరెక్టర్ ఆదేశాల మేరకు,జిల్లా కలెక్టర్ అనుమతితో ఈ పోటీలు నిర్వహించబడ్డాయి.ఈ ఎంపిక పోటీలలో మొత్తం 46 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.9 క్రీడా విభాగాలలో నిర్వహించిన ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జూలై 1నుండి హైదరాబాద్ హాకీంపేట్ లో జరగనున్న రాష్ట్రస్థాయి క్రీడల కోసం ఎంపిక చేసినట్లు డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పరిశీలకులు, శ్రీకాంత్,పెటా సెక్రటరీ భోజన్న,ఎస్జిఎఫ్ సెక్రటరీ రవీందర్ గౌడ్, పీడీలు,పీఈటీలు,విద్యార్థులు,ఇతర అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు బానిసై జీవితాలు నాశనం చేసుకోవద్దు




**ప్రజాపక్షం/ఖానాపూర్** : విద్యార్థులు,యువత మత్తుకు బానిస కాకుండా సక్రమంగా చదువుకొని ఉన్నత స్థితిలో ఉండాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి,ఖానాపూర్ సిఐ అజయ్ కుమార్ అన్నారు.ఖానాపూర్ పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మంగళవారం నిర్వహించిన ఆంటీ డ్రగ్స్ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ విద్యార్థులు,యువత మత్తుపదార్థులక అలవాటు పడి వారి జీవితాలను పాడు చేసుకుంటున్నారని,క్రమశిక్షగా చదువుకొని ఉన్నత స్థితిలో స్థిరపడాలని అన్నారు.ఈ సందర్భంగా కళాశాలలో నిర్వహించిన చిత్రలేఖన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆధ్యాపకులు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఖ్యాతం సంతోష్, బాబన్న,జాకబ్,మోహన్,రవీందర్,శ్రీనివాస్,అజయ్,మనోజ్ సత్యనారాయణ,అసిఫ్,ఉమెరా,పోలీస్‌లు,విద్యార్థులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలను తీసుకోవద్దు : జీవితాన్ని జైలు పాలు చేసుకోవద్దు..



**ప్రజాపక్షం/సోన్** : యువత మాదక ద్రవ్యాలకు బానిసై వారి ఉజ్వల భవిష్యత్తు కోల్పోతున్నారని సోన్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గోవర్ధన్ రెడ్డి సూచలన మెరకు హెడ్ కానిస్టేబుల్ రాథోడ్ జానర్ధన్ వెల్మల్ బొప్పారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు విద్యాసాగర్,ఆద్వర్యంలో బుధవారం చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. పధానోపాద్యాయులు విద్యాసాగర్ మాట్లాడుతూ మత్తు పదార్థాల వల్ల యువత శారీరకంగా,మానసికంగా,ఆర్థికంగా నష్టపోవడంతో పాటు తమ ఉజ్వల భవిష్యత్తును కోల్పోయి,జీవితాంతం జైలులో గడపాల్సి,వస్తుందని అన్నారు. చిత్రలేఖన పోటీలలో గెలిచిన విద్యార్థులు అశ్విత, అబ్దుల్ సైఫ్,రాజేశేఖర్ లకు బహుమతులతో అటు తాను స్వయంగా 500 అందజేశారు.కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ జాదవ్ మోహన్ కానిస్టేబుల్ వెంకట రమణ,కీర్తన,సంధ్య,సూర్య భాను, రాజు,సాయరెడ్డి,లక్ష్మ ణ్,బిక్షపతి నాయక్,లింగారెడ్డి,రాజమహేందర్,ముత్తన్న,రమేష్,దత్తురాం,సౌజన్య,ప్రభ,భారతి,సంపూర్ణ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## అర్హులందరికి ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి : సిపిఐ

**ప్రజాపక్షం/మాక్లూర్ :** గ్రామశాఖ మహాసభను రాజన్న అధ్యక్షతన మాక్లూర్‌లో బుధవారం నిర్వహించగా సిపిఐ రాష్ట్ర నాయకులు భూమయ్య, జిల్లా కార్యదర్శి సుధాకర్‌లు పాల్గొని మాట్లాడారు. సీపీఐ నిరంతరం ప్రజా, కార్మిక సమస్యల కోసం పోరాడుతున్నారని, సిపిఐ 100 సంవత్సరాల చరిత్రలో ఎంతో మంది త్యాగధనుల పోరాటాల మూలంగానే ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. రాష్ట్రంలో సిఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలిపారు. అర్హులైన వారందరికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని కోరారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అర్హులందరికి తక్షణమే అమలు చేయాలని కోరారు. రైతులు పండించిన పంటకు బోనస్ తక్షణమే రైతుల ఎన్ని ఖాతాల్లో తక్షణమే జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభలలో సీపీఐ జిల్లా నాయకులు సాయిలు పాల్గొన్నారు. గ్రామ శాఖ కార్యదర్శిగా సాయిలు, సహాయ కార్యదర్శులుగా సాగర్, రాజులను ఎన్నుకున్నామన్నారు.

## ట్రైనీ కలెక్టర్ పర్యటన.. నర్సరీల పరిశీలన

**ప్రజాపక్షం/ఎడపల్లి:** ట్రైనీ కలెక్టర్ కరోలినా చాంగ్ ఎన్.మావి బుధవారం నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్, ఠాణాకలాన్ గ్రామాల్లోని నర్సరీలను, ప్లాంటేషన్లను సందర్శించి, పరిశీలించారు. ఈ పర్యటనలో ఎన్నార్ ఈజీఎస్ పథకంలో భాగంగా పెంచుతున్న నర్సరీలలోని మొక్కల పెంపకం, వాటి అభివృద్ధి, మొక్కల సంఖ్యపై ఆమె ఆరా తీశారు. ఏపీవో శ్రీవాణి ని అడిగి వివరాలు తెలుసుకున్నారు. నర్సరీలలో మొక్కల పెరుగుదల తీరును, వాటి సంరక్షణ చర్యలను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. ట్రైనీ కలెక్టర్ పర్యటనతో నర్సరీల నిర్వహణ, మొక్కల పెంపకంపై స్థానిక అధికారులకు తగు సూచనలు, సలహాలు లభించాయి. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రంజిత్, ప్రేందాస్‌తో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

### మత్తు పదార్థాల ముప్పుపై అవగాహన సదస్సు

**ప్రజాపక్షం/మోర్తాడ్:** మాదక ద్రవ్యాల వినియోగాన్ని నిరోదించేందుకు ప్రజల్లో అవగాహన పెంచే ఉద్దేశ్యంతో నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో మోర్తాడ్ మండల కేంద్రంలో బుధవారం డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో 2కె రన్ నిర్వహించారు. అనంతరం పాఠశాల, జూనియర్ కళాశాల విద్యార్థుల కోసం వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. యువతలో మత్తు పదార్థాల ముప్పు గురించి అవగాహన కల్పించి, ఆరోగ్యకరమైన జీవితాన్ని ప్రోత్సహించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని ఎస్ఐ విక్రయ్ తెలిపారు. మాదక ద్రవ్యాల నిర్మూలనలో భాగంగా ఇలాంటి అవగాహన కార్యక్రమాలు పటిష్టంగా కొనసాగుతాయని ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## అసత్య ఆరోపణలు మానుకోవాలి

### మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ కన్నే ప్రేమలత సురేందర్

**ప్రజాపక్షం–/భీమ్‌గల్:** తనపై అసత్య రోపణలు చేస్తు బురద జల్లడానికి బిజెపి నాయకులు ప్రయత్నిస్తున్నారని భీమ్‌గల్ మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ కన్నే ప్రేమలత సురేందర్ అన్నారు. బుధవారం నాడు కాంగ్రెస్ పార్టీ కార్యలయంలో విలేఖరుల మాట్లాడారు.ఈ సందర్భగా చైర్‌పర్సన్ మాట్లాడుతు తను పదవి చెపట్టి నుండి 1కోటి 93లక్షల అవినీతి అని బిజెపి నాయకులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని వివరాలు తెలుసుకోని మాత్రమే ఆరోపణలు చేయాలన్నారు.పదవి చెపట్టిన తరువాతనే పాత బకాయిలు సుమారు 70లక్షల బిల్లులను తను పాలక వర్గం అను మతితో మాత్రమే చెల్లించినట్లు తెలిపారు.మిగిలిన 1 కోటి 20లక్షల రూపాయలు మూడు సంవ త్సరాల కాలంలో పాలకవర్గం ఆమోదం తెలిపిన తరువాతనే ఈ బిల్లులు చెల్లించినట్లు మాజీ చైర్‌ప ర్సన అన్నారు. మంగళవారం నాడు బిజెపి నాయకులు మాట్లాడుతు సంవత్సరంలోనే 19లక్షల బ్లిచింగ్ పౌడర్‌కు ఖర్చు అయ్యిందని ఆరోపనలు చేశారని కాని అట్టి బిల్లులో ఇదివరకే ఉన్న 7ల క్షల బిల్లులను చెల్లించి మిగిలిన 12 లక్షల బిల్లులు గడిచిన మూడు సంవత్సరాలకు సంభందించిందన్నారు.పట్టణంలో 20 బోర్లకు గాను 34 లక్షల బిల్లులకు గాను ప్రతి కౌన్సలర్లు,కోఅప్షన్ సభ్యులకు 14 మందికి కలిపి తల 2 లక్షల ప్రోసిడింగ్ కాపీలను ఇచ్చినట్లు తెలిపారు.

### గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ భవన నిర్మాణానికి

## స్థలం కోసం కలెక్టర్‌కు వినతి..



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ (టిజీఓఎస్) నిర్మల్ జిల్లా కార్యవర్గం బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌ను కలెక్టర్ ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసింది.తమ అసోసియేషన్ భవనం నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని కేటాయించాలని వారు కలెక్టర్‌ను కోరారు.సీసీఎల్ఏజారీ చేసిన జీవీ(గవర్నమెంట్ ఆర్డర్)మేరకు అసోసియేషన్ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని టీజీఓఎస్ ప్రతినిధులు కలెక్టర్‌కు విన్నవించారు.ఈ వినతిపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు టీజీఓఎస్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గం తెలిపింది.కలెక్టర్ కు తమ తరపున ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టీజీఓఎస్.అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ పి.జి రెడ్డి,జిల్లా కార్యదర్శి ధాత్రికా రమేష్,అసోసియేట్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్,జాయింట్ సెక్రటరీ సుదర్శన్,పబ్లిసిటీ సెక్రటరీ విష్ణువర్ధన్,ఆఫీస్ సెక్రటరీలు రాజమల్లు,క్రాంతి కుమార్,స్పోర్ట్స్ సెక్రటరీ వినోద్ కుమార్,ఈసీ సభ్యులు శ్రీహరి,జీవరత్నం తదితరులు పాల్గొన్నారు.

## ఒకే ఉపాధ్యాయుడు..94 మంది విద్యార్థులు..



**ప్రజాపక్షం/ఖానాపూర్ :** ఖానాపూర్ మండలం బీర్నంది గ్రామ పాథమిక పాఠశాలలో విద్యార్థులు గణనీయంగా ఉన్న ఉపాధ్యాయుడు ఒక్కరే ఉన్నారు.రెగ్యులర్ గా ఒక ఉపాధ్యాయుడు ఒక ఉపాధ్యయురాలు ఉన్నప్పటికీ,అందులో ఉన్న ఉపాధ్యాయురాలు బెటర్నరీ సెలవుల నిమిత్తం లాంగ్ లీవ్ లో ఉన్నారు.ఈ ఉన్న ఒక ఉపాధ్యాయుడు అన్ని సబ్జెక్టులు చెప్పుతు పాఠశాల విద్యార్థులను చూసుకుంటున్నారు.విద్యార్థులు లేని చోట ఉపాధ్యాయులు ఉన్న విద్యార్థుల సంఖ్య ఉన్న చోట ఇలా ఉపాధ్యాయుల ఒకే ఉపాధ్యాయుడు ఉండడం,ఆచర్యకరం,రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సంఖ్యను పెంచండి అని పదే పదే చెప్తూ ఇలా విద్యార్థులు పెరిగిన చోట ఉపాధ్యాయుల కొరత ఉంచడం సరైన చర్య కాదు అని గ్రామస్తులు,విద్యార్థుల తల్లిదండ్రులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.టీచర్లు లేని పాఠశాలలో తమ విద్యార్థులను ఉంచామని వేరే పాఠశాలలో చేర్పిస్తామని అంటున్నారు.అలా చేయడం ద్వారా ప్రభుత్వ పాఠశాల ఉనికి దెబ్బతింటుందని ఇకనైనా ఉన్నతాధికారులు,విద్యార్థులు అధికంగా ఉన్న ఈ పాఠశాలలో ఉపాధ్యాయులను నియమించి తమ పిల్లల చదువులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా చూడాలని పిల్లల తల్లిదండ్రులు,గ్రామస్తులు అంటున్నారు.

## ఎమర్జెన్సీ ప్రజాస్వామ్యానికి చీకటి యుగం..

### బిజెపి నేతల విమర్శ



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** 1975 లో అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ విధించిన అత్యవసర పరిస్థితి(ఎమర్జెన్సీ) ని దేశ చరిత్రలో ఒక చీకటి యుగంగా బీజేపీ నేతలు అభివర్ణించారు.జూన్ 25 ఎమర్జెన్సీ వ్యతిరేక దినం సందర్భంగా నిర్మల్ జిల్లాలోని బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజలు,మేధావుల సమావేశంలో ముధోల ఎమ్మెల్యే రామారావు పటేల్,నిర్మల్ జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్,స్టేట్ స్పోక్ పర్సన్ సంగప్ప పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,1975 జూన్ 25న ఇందిరా గాంధీ ఎమర్జెన్సీ విధించినప్పుడు ప్రజాస్వామ్యవాదులను,ప్రతిపక్ష పార్టీల నేతలను అత్యంత క్రూరంగా వేధించారని గుర్తు చేశారు.భారతదేశంలో రాజ్యాంగమే అత్యుత్తమైనదని,ప్రజాస్వామ్య విలువలున్న మన దేశంలో రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నం జరిగిందని వారు తీవ్రంగా విమర్శించారు.జూన్ 25 ను ఎప్పటికీ మర్చిపోలేమని,ఇది దేశ చరిత్ర లో ఒక చీకటి యుగమని పేర్కొన్నారు.ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా భారతీయ జనసంఘ్,ఆర్ఎస్ఎస్ నేతలు ముందుండి పోరాటం చేశారని,దీంతో నియంతృత్వంపై ప్రజాస్వామ్యం విజయం సాధించిందని బీజేపీ నేతలు తెలిపారు.ఎమర్జెన్సీతో ప్రజాస్వామాన్ని ఖూనీ చేసి,చరిత్రను మర్చిపోయే ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నా యకులు రావుల రాంనాథ్,అయ్యన్నగారి భూమ య్య, మాజీ జిల్లా అధ్యక్షుడు అంజు కుమార్ రెడ్డి,జిల్లా ప్రధా న కార్యదర్శులు సామ రాజేశ్వర్ రెడ్డి,మెడిసిమ్మె రాజు, దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు రాచకొండ సాగర్, యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఒడిసెల అర్జున్,మహిళ మోర్చా జిల్లా అధ్యక్షురాలు రజిని వైద్య,పట్టణ అధ్యక్షు డు ఆకుల కార్తీక్,స్టేట్ కౌన్సిల్ సభ్యులు దశరథ్ పోశె ట్టి,ఆడేపు సుధాకర్,మండల అధ్యక్షుడు కాల్వ నరేష్, బరుకుంట నరేందర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ వరం...

### ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్..



**ప్రజాపక్షం/కుంటాల :** పేదింటి ఆడపడుచులకు కల్యాణ లక్ష్మీ పథకం వరమని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు.బుధవారం మండల కేంద్రలోని రైతువేదిక లో నిర్వహించిన కల్యాణలక్ష్మి ,షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 32 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణిచేశారు.కార్యక్రమం లో బైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద రావు పటేల్,తహసీల్దార్ కమల్ సింగ్,మాజీ ఎంపిపి గజ్జరాం,నాయకులు బి వి రమణ రావు,జక్కుల గజేంధర్,భోగ గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## కృత్రిమ మేధస్సు ద్వారా బోధన తరగతుల ప్రారంభం

**ప్రజాపక్షం / ఆర్మూర్ :** మునిసిపల్ కేంద్రంలోని శ్రీ భాషిత పాఠశాలలో మంగళవారం సాయంత్రం ఓ ప్రయివేటు కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్, ప్రొఫెసర్ డా.వి. బాలకిష్టా రెడ్డిచే కృత్రిమ మేధస్సు ద్వారా విద్యాబోదన తరగతుల ప్రారంభోత్సవం జరిపించారు. ఈ కార్యక్రమంలో బాలకిష్టారెడ్డి పదవ తరగతి విద్యార్థులతో విద్యా ప్రాముఖ్యత గురించి ముచ్చటించారు. ఇంత మంచి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సు ప్లాట్‌షామ్‌ను విద్యార్థులకు అందిస్తున్న శ్రీ భాషిత పాఠశాల యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పోలపల్లి సుందర్ భాగంగా పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వృద్ధురాలిని పరామర్శించిన కలెక్టర్

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** ఆర్మూర్ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పెర్కిట్ ప్రాంతానికి చెందిన బుజ్జమ్మ అనే వృద్ధురాలిని కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి బుధవారం పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న బుజ్జమ్మను అంబులెన్స్ సిబ్బంది గమనించి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో చేర్పించగా ఆమెను ఆస్పత్రి వర్గాలు సరిగ్గా పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారని పలువురు ఫోన్ ద్వారా జిల్లా కలెక్టర్ దృష్టికి తెచ్చారు. దీంతో తక్షణమే స్పందించిన కలెక్టర్ వృద్ధురాలు బుజ్జమ్మకు నాణ్యమైన వైద్య సేవలందించాలని జీజీహెచ్ ఆస్పత్రి అధికారులను ఆదేశించారు. దీంతో బుజ్జమ్మను తిరిగి జీజీహెచ్‌కు షిఫ్ట్ చేయాలని పూర్తిగా కోలుకునే వరకు మెరుగైన చికిత్స అందించాలని, అవసరమైతే హైదరాబాద్‌లోని గాంధీ ఆస్పత్రికి తరలించాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు బుజ్జమ్మను వెంటనే జిల్లా జనరల్ ఆస్పత్రికి తరలించి మెరుగైన చికిత్స అందిస్తున్నారు.

## తల్లిదండ్రులు లేరని ఆందోళన చెందవద్దు : ప్రేమలత అగర్వాల్

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** తల్లిదండ్రులు లేరని ఆందోళన చెందవద్దని బాగా చదువుకుని ఉన్నత స్థాయిలో ఎదగాలని తెలంగాణ స్టేట్ కమీషన్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ సభ్యురాలు ప్రేమలత అగర్వాల్ అన్నారు. బుధవరాం జిల్లా కేంద్రంలో ఆకస్మిక సందర్శనలో భాగంగా జిల్లా కేంద్రంలోని బాలసదనం, శిశు గృహ, సారంగాపూర్ జడ్పీహెచ్ఎస్‌ను సందర్శించి పిల్లలతో సంభా షించారు. ఈ సందర్భంగా పిల్లలతో మాట్లాడుతూ తల్లిదండ్రులు లేరని ఆందోళన చెందకుండా పిల్లలు బాగా చదువుకోవాలని ఉన్నత స్థాయిలో ఎదగాలని కోరారు. అలాగే శిశు గృహాన్ని సందర్శించి పిల్లలకు అందిస్తున్న సౌకర్యాలు ప్రభుత్వం నుంచి వారికి అవసరమైన పొందాల్సిన సౌకర్యాలపై తెలియజేయాలని సూచనలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి షేక్ రసూల్ బి, జిల్లా బాలల రక్షణ అధికారి చైతన్యకుమార్, మండల విద్యాధికారి, స్కూల్ హెడ్ మాస్టర్ శిశు గృహ మేనేజర్ బాలసదనం సూపరింటెండెంట్ వినోద, స్వర్ణలత, చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది పాల్గొన్నారు.